ACCION FRATERNA
ecology
centre
sustainable . human . nature

## సుస్థిర వ్యవసాయం & విభిన్న జీవనోపాధులు ప్రాజెక్ట్

## 2019 - 2020

# లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక


**ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటరు**

ఉప్పరపల్లి రోడ్డు, బెంగళూరు హైవే

అనంతపురము - 515 002, ఆంధ్రప్రదేశ్

Tel:+91 (O) 8554 - 244 222, 246 884 Fax : +91 (O) 8554 - 244990

Email : mallareddy@accionfraterna.org ; yvmallareddy@yahoo.co.in

www.af-ecologycentre.org



This project is supported by :

Brot für die Welt

# సంక్షిప్తంగా ఎకాలజీ సెంటరు గురించి ...

ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటరును స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు 1982 సం॥లో నెలకొల్పినారు. అప్పటి నుండి కరువు నివారణ, పర్యావరణాభివృద్ధి, విధానపర నిర్ణయాలను ప్రభావితం చేయగలిగే స్వయం శక్తీకరణ కార్యక్రమాలను అమలు పరుస్తూ ఉంది. 1986 సం॥ నుండి అనంతపురము జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాన్ని సంస్థ విజయవంతంగా అమలు పర్చగలిగింది. బహుశా భారతదేశంలోనే ఒక స్వచ్ఛంధ సంస్థ అమలుపర్చిన అతి పెద్ద ప్రజాభాగస్వామ్య వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమంగా చెప్పుకోవచ్చు. సుమారు 300 గ్రామాలలో 60,000 మంది రైతులతో 1.35 లక్షల ఎకరాలలో అమలుపర్చిన కార్యక్రమం ఇది. ప్రజలతో కలిసి పని చేయడంలోనూ అధిక సంఖ్యలో అత్యంత నాణ్యతతో కూడిన నిర్మాణాలు పూర్తి చేయడంలోనూ సంస్థ పేరెన్నికగన్నది. వాటర్‌షెడ్ పథకంలో ప్రధానంగా భూమి, తేమ సంరక్షణ, వాన నీటి సంరక్షణ, పళ్ళ తోటల అభివృద్ధి, వర్షాధార వ్యవసాయ కార్యక్రమాలు, బయోగ్యాస్, ప్రజల వ్యవస్థీకృత అభివృద్ధి లాంటి పథకాలమీద పని చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాన్ని ప్రజానుకూలంగా మలచడానికి విధానపర నిర్ణయాలస్థాయిలో సంస్థ చెప్పుకోదగిన స్థాయిలో కృషి చేయగలిగింది. విధానపర నిర్ణయాలు గైకొనే స్థాయిలో "ఆంధ్రప్రదేశ్ వాటర్ కన్సర్వేషన్ మిషన్", " ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమీషన్ ఆన్ ఫార్మర్స్ వెల్‌ఫేర్, అడ్వయిజరీ కమిటీ ఆన్ వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇన్ ఆంధ్రప్రదేశ్" లాంటి సంస్థలతో కలిసి సంస్థ చురుకైన పాత్ర నిర్వహించింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో కూడా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని కరువు నివారణ పద్ధతులను, వివిధ సంప్రదింపుల కమిటీలలో చురుకుగా పాల్గొన్నది.

2007వ సంవత్సరం నుండి వాటర్‌షెడ్ కార్యక్రమాలతో పాటు, సుస్థిర వ్యవసాయ పద్ధతులను మారుతున్న వర్షాభావ పరిస్థితులకు అనుకూలంగా పంటల విధానాలను వ్యాప్తి చేసి, గ్రామీణ జీవనోపాదులను మెరుగు పరచాలనే లక్ష్యంతో ఎకాలజీ సెంటరు కృషి చేయుచున్నది. జిల్లాలోని 14 మండలాలలో (ధర్మవరం, రాప్తాడు, రామగిరి, కనగానపల్లి, ఆత్మకూరు, కూడేరు, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, గుమ్మగట్ట, కంబదూరు, అమరాపురం, బెళుగుప్ప, కుందుర్పి, శెట్టూరు) 280 గ్రామాలలో దాదాపు 60,000 మంది కరువు పీడిత రైతు కుటుంబాలతో ప్రస్తుతము ప్రత్యక్షంగా పనిచేయుచున్నది. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయాన్ని కరువు నుండి రక్షించి లాభసాటిగా చేయుటకు, వ్యవసాయములో బహుళ పంటల పద్ధతిని, ముఖ్యంగా ఆహార పంటలు మరియు వృక్ష పంటలను మిశ్రమ పంటలుగా ప్రోత్సహిస్తున్నది. రసాయనాలు లేని, పర్యావరణహిత, ప్రజారోగ్యహిత, రైతుహిత ప్రకృతి వ్యవసాయ విధానము వ్యాప్తి చేయడం ముఖ్య లక్ష్యంగా రైతులను సస్యమిత్ర గ్రూపులుగా ఏర్పాటు చేసి, గ్రామస్థాయిలో, మండల స్థాయిలో సస్యమిత్ర గ్రూపుల ఫెడరేషన్లను ఏర్పాటు చేసి, ఈ రైతు సంస్థల ద్వారా ఎకాలజీ సెంటరు పనిచేయుచున్నది.

**డా॥ వై.వి. మల్లారెడ్డి**

**డైరెక్టర్**

# ముందు మాట

## కరువు పీడిత అనంతపురము జిల్లాలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా వర్షాధార ఆహార పంటలు

### పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం అంటే ఏమిటి?

ఒక ప్రత్యేకమైన ప్రకృతి వ్యవసాయ విధానమును శ్రీ సుభాష్ పాలేకర్ ప్రవేశపెట్టారు. దీనినే ఆయన పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (Zero Budget Natural Farming) అని అంటున్నారు.

ప్రస్తుతం రైతులు పాటిస్తున్న రసాయనిక వ్యవసాయం వలన క్రింద తెల్పిన విధంగా అనేక దుష్ఫలితాలను అనుభవించవలసి వస్తున్నది.

**1. అధిక పెట్టుబడులు :** ఈ విధానంలో పంట పెట్టుబడులు చాలా అధికంగా వుంటాయి. రసాయనిక ఎరువులు పురుగు మందులు కోసం ప్రతి పంటపైన అధికంగా రైతులు ఖర్చుపెట్టక తప్పదు. అధిక ఖర్చుతో కూడియున్నందు వలన చిన్న రైతులు భరించలేక వ్యవసాయమును మానుకొని కూలీలుగా మారుతున్నారు. ఈ విధానం వలన రాను రాను రైతులే కనుమరుగై పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు మాత్రమే వ్యవసాయం చేసే పరిస్థితికి వస్తుంది. ఈ విధానము పాటించిన అమెరికా యూరోపు దేశాలలో పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు మాత్రమే ఒక్క సంస్థ కొన్ని వేల ఎకరాలలో వ్యాపార వ్యవసాయం చేస్తూ రైతులు కనపడకుండాపోతున్నారు.

**2. విషాహారం ద్వారా జబ్బులు :** ఈ విధానం ద్వారా పండించిన పంటలు ముఖ్యంగా ఆహార పంటలు, రసాయనాల మూలంగా కలుషితమైపోవుటవలన విషాహారం పండించిన రైతులకే కాదు సమాజంలోని ప్రజలందరికీ కూడా అనేక జబ్బులకు కారణమౌతున్నది. దీని ద్వారా సర్వత్రా ప్రజారోగ్యం దెబ్బ తింటున్నది. కనీ వినీ ఎరుగని, మందులకు లొంగని అనేక జబ్బులు మనుషులకు చిన్న వయసులోనే వస్తున్నవి.

**3. భూమి నిర్వీర్యం కావడం :** రసాయనాలు అధికంగా వాడకం వలన నేలలో సేంద్రియ పదార్థము మరియు నేలలోని సూక్ష్మజీవులు నశించిపోయి నేల ఉత్పాదకత తిరుగులేని విధంగా దెబ్బ తింటున్నది. నేలలో కోట్లాది సూక్షజీవుల జీవావరణం పంటలకు దోహదము చేస్తుంది. రసాయనాలు అలాంటి సూక్ష్మ జీవుల జీవావరణాన్ని ధ్వంసం చేస్తాయి. తద్వారా నేల నిర్జీవమై ఉత్పాదకత పడిపోతున్నది.

**4. పర్యావరణం దెబ్బ తినడం :** పర్యావరణం అంటే నేల, గాలి, అడవులు, రకరకాల పంటలు, చెట్లు, పక్షులు, పశువులు, క్రిములు, కీటకాలు కలిసి సహజీవనం చేసే సమతౌల్యపరిస్థితి జీవవైవిధ్యానికి అధిక రసాయనాలు వాడడం, పెట్టిన పంటనే పదే పదే పండిస్తూ వ్యవసాయంలో భిన్న పంటలకు,

అవకాశం లేకుండా పోయింది. ఏకపంట కారణంగా పంటలలో, ఏకపంటగా విత్తన రకాలలో వైవిధ్యం / భిన్నత్వం లోపించి, అనేక పంటలు కనుమరుగైపోతున్నాయి. అంతేగాక పంటలపై ఆధారపడి జీవించే అనేక రకాలైన పక్షులు, జంతువులు, పురుగులు, సూక్ష్మజీవులు కూడా కనుమరగవుతున్నాయి. తద్వారా జీవరాశుల ఆహార గొలుసు దెబ్బతిని, పర్యావరణ సమతుల్యం లోపించి పంటలకు, మందులకు లొంగని అనేక కొత్త కొత్త చీడపీడలు ఆశిస్తున్నాయి.

**5. వాతావరణ వైపరీత్యాలు :** వాతావరణం అంటే వర్షాలు, ఉష్ణోగ్రతలు, గాలిలో తేమ కలిసి ఏర్పడే వాతావరణ పరిస్థితి. అందుకే వాతావరణం ప్రాంతానికి, ప్రాంతానికీ మారుతూ వుంటుంది. రసాయన వ్యవసాయ విధానంలో రసాయనాలు అధికంగా వాడుటవలన, పెట్రోలు, డీజల్ విద్యుచ్ఛక్తి మొదలగు ఇంధనములను ఎక్కువగా వాడుట వలన, కర్బన వాయువులను గాలిలోకి అధికంగా వదలడం వలన వాతావరణ కాలుష్యం పెరిగిపోయి "వాతావరణ అత్యవసర పరిస్థితి" ఏర్పడింది. దీనిని "వాతావరణ మార్పు" (Climate Change) అంటున్నారు. ఈ వాతావరణ మార్పు అత్యవసర పరిస్థితి కారణంగా అకాల వర్షాలు పడడం, సకాల వర్షాలు లేకపోవడం, ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోవడం, కరువులు అధికంగావడం, వరదలు అధికంగావడం, సునామీలు, భూకంపాలు సంభవించడం, సముద్ర మట్టము పెరిగి తీర పట్టణాలు మరియు ప్రాంతాలు మునిగిపోవడం, అధిక వేడి కారణంగా మనుషులతో సహా ఇతర జీవరాశులలో రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం, పంటల ఉత్పాదకత తగ్గిపోవడం లాంటి అనేక సమస్యలు అన్నిచోట్ల ప్రపంచమంతటా ఎదుర్కోవలసివస్తున్నది.

పై సమస్యలకన్నింటికీ పరిష్కారంగా పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయ విధానము పనిచేస్తుందని చెప్పబడుతున్నది.

**పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం అంటే :** ప్రకృతి వ్యవసాయం అంటే రసాయనాలు ఏ మాత్రం లేకుండా, రైతు తన ఇంటి దగ్గర లేదా తన పొలంలో, లేదా చుట్టుప్రక్కల లభ్యమయ్యే ఆవు పేడ, గంజు లాంటి ఖర్చు లేని వనరులను ఉపయోగించి చేసే వ్యవసాయ విధానమును ప్రకృతి వ్యవసాయం లేదా పెట్టుబడి లేని వ్యవసాయం అంటున్నారు.

ప్రధాన పంటకు అయ్యే ఖర్చును రైతు అంతర పంటల నుండి వచ్చే ఆదాయముతో భరించి, ప్రధాన పంట నుండి వచ్చే ఆదాయమును నికర ఆదాయముగా పొందడమే పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంగా పొందడమే పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంగా చెప్పుకుంటున్నాము.

## వర్షాధార ఆహార పంటల అవసరం ఏమిటి ?

అనంతపురము జిల్లా రాష్ట్రం మొత్తం మీదనే తక్కువ వర్షపాతం కలిగి తీవ్రంగా కరువుల పాలవుతున్న జిల్లా. ఒకే పంటగా మారిన వర్షాధార వేరుశెనగ పంటకు పెట్టుబడులు పెరిగి, పంటలు రాక

రైతులకు భారంగా మారి, గడచిన 20 సంవత్సరాలుగా రైతులకు కన్నీళ్ళు, అప్పులను మిగిలిస్తోంది. జిల్లాలో నీటి సాగు సదుపాయం లేక, దాదాపు 25 లక్షల ఎకరాల వ్యవసాయానికి కేవలము అరకొరగా వచ్చే వర్షమే దిక్కుగా ఉంది. ఈ నేపథ్యంలో గోరుచుట్టు మీద రోకటిపోటులా, ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన భూతాపం కారణంగా వచ్చే అకాల, అరకొర వర్షాలు చినుకులుగా భూమిని తాకేలోపుగానే ఆవిరిగా మారిపోతున్నాయి. భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతూ వ్యవసాయం కోసం వేసుకున్న వేలాది బోర్లు రైతుల కంట కన్నీరు పెట్టిస్తున్నాయి.

అధిక ఖర్చుతో, రెట్టింపు కరువులతో అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రస్తుత రసాయన వ్యవసాయ విధానం నుంచి రైతులు బయటపడాలి. తక్కువ ఖర్చుతో పర్యావరణానికి, రైతు కుటుంబాలకు మేలు చేసే పెట్టుబడి తక్కువ అవసరమయ్యే ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ఆచరించాలి. తక్కువ పెట్టుబడితో, స్థానిక వనరులను, వ్యవసాయ వ్యర్థాలను వినియోగిస్తూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అభివృద్ధి చేయడానికి ఎ.ఎఫ్.ఎకాలజి సెంటరు కృషి చేస్తున్నది. రైతులలో విస్తృతంగా సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేస్తోంది. వర్షాధారం క్రింద వేరుశనగ పంటకు కాలం చెల్లినట్లు రైతులు భావిస్తున్నారు. వర్షాధార వేరుశనగ ఏక పంట విధానం నుండి బయట పడాలని ఈ సందర్భంలో చాలామంది రైతులు కూడా కోరుకుంటున్నారు. ఈ దిశగా, వ్యవసాయం రైతులకు ఆదాయాన్నిచ్చే జీవనోపాధిగా మార్చడానికి అనువైన పంటలేవో గుర్తించవలసి ఉంది.

వాస్తవానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు – రసాయనాలు లేకుండా దిబ్బ ఎరువుతో వ్యవసాయం, పంట మార్పిడులు, అంతర పంటలు అనంతపురము జిల్లా రైతులకు కొత్తకాదు. వందల సంవత్సరాలుగా అనుభవంతో వుంటున్నవే. పాత అనుభవాలను మారిన అవసరాలను, శ్రీ సుభాష్ పాలేకర్ గారి పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ విధానమును దృష్టిలో ఉంచుకొని వివిధ రకాల ఆహార ధాన్యాల, మిశ్రమ పంటల శాస్త్రీయ విధానాలను పాటించవలసి ఉన్నది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ, రసాయనాల జోలికి పోకుండా, ప్రజారోగ్యానికి పౌష్టికాహారం, రైతులు ఆదాయ భద్రత కల్పించడంతో పాటు, ఎంతో విలువైన భూమి ఉత్పాదకతను శాశ్వతంగా అభివృద్ధి చేయవలసిన అవసరమున్నది. పెరుగుతున్న భూతాపానికి, కరువులకు తట్టుకొనే విధంగా చిరుధాన్యాల, పప్పుదినుసుల మిశ్రమ పంటలను, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించవలసి ఉన్నది.

ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేసి, వారిచే పాటింపచేయుటకు సస్యమిత్ర గ్రూపులు, గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యల పూర్తి భాగస్వామ్యముతో, వారి పర్యవేక్షణలో జరుగవలసిన అవసరం ఉంది.

**పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ ముఖ్య ఉద్దేశ్యములు :**

1) కరువును తట్టుకొనే విధంగా ధాన్యపు పంటలు, పప్పుదినుసుల అంతర, మిశ్రమ పంటలను ప్రోత్సహించుట.

2) బెట్ట / వరుపు సమయంలో పంటలు కరువుకు గురికాకుండా రక్షకతడులతో కాపాడుట.

3) రైతులకు పంట పెట్టుబడి ఖర్చులను తగ్గించుట, పంట దిగుబడులను పెంచుట. తద్వారా నికర ఆదాయం పెంచుట.

4) భూమిలో సేంద్రియ పదార్థమును పెంచి, భూమి ఉత్పాదక సామర్థ్యమును పెంచుట.

5) మిశ్రమ, బహుళ పంటల ద్వారా నేలపైన ఎక్కువ కాలం (8 లేక 9 నెలలు) పంటలు ఉండే విధంగా, తద్వారా భూమిపై ఎండ పడకుండా కాపాడి, నేలలోని సూక్ష్మజీవులను రక్షించి, తద్వారా పంట దిగుబడులను పెంచుట.

6) కుటుంబానికి మరియు ప్రజలకు రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారపంటలను పండించి అందించుట. తద్వారా అందరి ఆరోగ్యమును కాపాడుట.

7) రైతుకు నికర ఆదాయముతో పాటు, పశువులకు మేతను వృద్ధి చేయుట, పశు పోషణకు ప్రోత్సహించుట.

8) సంవత్సరిక / కార్తి పంటలతో పాటు, వర్షాధారంపై పండే వృక్ష పంటలను – మామిడి, సీతాఫలం, నేరేడు, సీమచింత, ఉసిరి, రేగు లాంటి పంటలు కరువుకు తట్టుకొని ఫలాలను అందించగలవు. ఈ వృక్ష పంటలతో పాటు మధ్య సాలులలో ధాన్యపు పంటలు, పప్పుదినుసులు, కూరగాయల పంటలను పెట్టి ఆదాయాన్ని పెంపొందించుట.

**చివరిగా ... మనమందరం పట్టుదలతో చురుకుగా ఆశయ సాధన కోసం కృషి చేద్దాం, రైతుల జీవితాలలో వెలుగులు నింపుదాం !**

పై ఉద్దేశ్యాలను దృష్టిలో ఉంచుకొని, రైతుల అనుభవాలను కూడా దృష్టిలో ఉంచుకొని క్రింద తెలిపిన కొన్ని పంటల నమూనాలను తయారు చేసుకోవడం జరిగింది. ఈ పంటల నమూనాలు చాలావరకు అనంతపురము కరువు పరిస్థితులకు చాలావరకు తట్టుకొని అంతో, ఇంతో పంటలను అందిస్తాయి. స్థానిక పరిస్థితులు, శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటరు రూపొందించిన ఈ బహుళ, అంతర పంటల నమూనాలను రైతులు అవలంబిస్తే కరువు తీవ్రత తగ్గుతుందని, రైతు కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు పశువులకు మేత భద్రత కూడా ఏర్పడుతుందని మా విశ్వాసం. ఈ పంటల ద్వారా జీవ వైవిధ్యం పెరిగి భూమి కూడా రాను రాను సారవంతంగా తయారవుతుంది. రైతులకు పెట్టుబడులను గణనీయంగా తగ్గిస్తూ, ఖరీదైన రసాయన ఎరువులు వాడకుండా జీవ నియంత్రణ పద్ధతుల్లోనూ, కషాయాలతోనూ చీడ పీడలను నివారించుకోవడం కూడా రైతులు నేర్చుకుంటారు. ఈ పంటల విధానాన్ని ఆచరణలో విజయవంతం చేయడం ద్వారా రైతులకు కరువుకు తట్టుకొనే పరిస్థితులు ఏర్పడవచ్చును. తక్కువ పెట్టుబడులు అవసరమయ్యే ఆహార మిశ్రమ పంటలతో సుస్థిర వ్యవసాయాన్ని ఆచరిద్దాం. మనుషుల, పశు-పక్ష్యాదుల ఆరోగ్యాలతోపాటు, భూమి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకుందాం. ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయం చేద్దాం.

ఈ మిశ్రమ పంటల ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ ఏర్పాటు చేయడానికి అవసరమైన సాంకేతిక, నిర్వహణ పద్ధతులను ఈ పుస్తకంలో వివరిస్తున్నాం. సస్యమిత్ర గ్రూపులు, గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యలు, కార్యకర్తలు అందరూ చురుకుగా పాల్గొని పైన చెప్పిన ఉద్దేశ్యాలను నెరవేర్చడానికి కృషిచేయాలని మనవి చేస్తున్నాము. మీ అందరి నాయకత్వంలో, మీ ఆధ్వర్యంలో ప్రయోగ క్షేత్రాలు విజయవంతంగా నిర్వహించుటకు బాధ్యత వహించాలని మనవి చేస్తున్నాము. రైతులు ఇందులోని సాంకేతిక,నిర్వహణ పద్ధతులను తు.చ తప్పకుండా పాటించాలని మనవి చేస్తున్నాం. ఈ పద్ధతులను రైతులు సక్రమంగా పాటించినపుడే ఈ ప్రయోగ ప్రదర్శనాక్షేత్రాల ఉద్దేశం విజయవంతమై మనకు కరువుకు తట్టుకొనే పంట నమూనాలను తక్కువ పెట్టుబడి పంట పద్ధతులను అనుభవపూర్వకంగా తెలుసుకొంటాం.

ఈ సంవత్సరం మన జిల్లాలో మంచి వర్షాలు సకాలంలో కురిసి, మంచి పంటలు పండాలనీ, చెరువులు బోరు బావులలో నీళ్ళు నిండి భూగర్భ జలాలు కూడా పుష్కలంగా అందుబాటులో ఉండాలని కాంక్షిస్తున్నాను. మనమందరి పట్టుదల, కృషితో వ్యవసాయంలో మార్పులను సాకారం చేసి రైతుల జీవితాలలో వెలుగులు చూద్దాం !

మీ శ్రేయోభిలాషి

**డా॥ వై. వి. మల్లారెడ్డి**

డైరెక్టరు,

ఎ.ఎఫ్.ఎకాలజి సెంటరు.

24.04.2019

అనంతపురము.

# మరొక మాట

మెట్ట వ్యవసాయము లాభసాటిగా లేనందున రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెట్ట వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి దిగుబడి పెంచడము ఒక మార్గమైతే ఖర్చు తగ్గించడము రెండవ మార్గము. దిగుబడి పెంచడానికి వాన నీటిని నిల్వ చేయడము, ఒక చిరు తడి యివ్వడము, వంటి పనులు ముఖ్యమైనవి. ఖర్చు తగ్గించడానికి పరిశోధనలో వచ్చిన ఫలితాలు, రైతుల అనుభవాలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, మరియు సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల నుంచి కొన్ని మంచి పద్ధతులను సేకరించి ఈ కరదీపికలో పొందుపరిచాము. అలాగే వివిధ పంటలతో కూడిన నమూనాలు తయారు చేయబడినవి. ఈ నమూనాలలో ఖర్చు తక్కువతో పండించే పంటలను చేర్చడము జరిగింది.

ఈ పద్ధతులన్నిటిని రైతులు పొలాల్లో, రైతుల భాగస్వామ్యంతో వ్యాప్తి చేయడానికి ఎ.ఎఫ్. సంస్థ నిర్ణయించడమైనది. ఈ పంట నమూనాలు, పద్ధతులను ప్రస్తుతము రైతులు పండిస్తున్న పంటలు, పద్ధతులతో పోల్చడము జరుగుతుంది. ఈ పంటల ఫలితాలను బట్టి లాభదాయకంగా ఉండి, ఖర్చు తక్కువయ్యే పంటలు, పద్ధతులను రైతులు ఎన్నుకోవచ్చు. అందుకని రైతు సోదర, సోదరీమణులు ప్రయోగాలను జాగ్రత్తగా చేసి, క్షుణ్ణంగా పరిశీలించి పంట పూర్తయిన తర్వాత పంటల దిగుబడి, ఆదాయము లెక్క చేసి ఏ ఏ పంటలు లాభాదాయకమో సరైన నిర్ణయానికి రావలసిందిగా మనవి చేస్తున్నాము.

మీ శ్రేయోభిలాషి
**డా॥ టి. ఎల్లమందారెడ్డి**
సుస్థిర వ్యవసాయ కార్యక్రమ అధిపతి

24.04.2019
ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్
అనంతపురము.

## 2019- 20 సం॥లో ప్రాజెక్టు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం కోసం చేపట్టదలచిన కార్యక్రమాలు

### లక్ష్యాలు:

### 1.గ్రూపులను బలోపేతం:

- సస్యమిత్ర గ్రూపులను బలోపేతం చేయడం. సస్యమిత్ర గ్రూపులు పంచసూత్రాలు పాటించి, స్వతంత్రంగా నిర్వహించుకుంటూ 'A' గ్రేడు లో వుండడం.
- క్రింద తెలుపుతున్న కార్యక్రమాలనన్నింటినీ సస్యమిత్ర గ్రూపులలో చర్చించి వాటికి తగిన లబ్దిదారులను సస్యమిత్ర గ్రూపులలో నిర్ణయించవలయును. సస్యమిత్ర గ్రూపులలో చర్చించి నిర్ణయించకుండా ఏ కార్యక్రమము అమలు చేయరాదు.

### 2. సుస్థిర వ్యవసాయం:

- వర్షాధార రైతులైన మన గ్రూపు సభ్యులు అదునులో విత్తుకోవడానికి సంస్థ పరిచయం చేసిన రోవాటర్ సోయింగ్ (నీరుపోసి విత్తుకోవడం)తోపాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, ప్రాజెక్టు ఏరియా గ్రామాలలో 2300 ఎకరాలలో 2300 మంది రైతులు విత్తనం వేసుకొనేలా ఫెసిలిటేట్ చేసి ప్రదర్శనల ద్వారా ఈ పద్ధతులను వ్యాప్తి చేయాలి.
- బెట్ట సమయాలలో పంటను కాపాడుకోవడానికి 10,000 ఎకరాలలో మన సంస్థ సస్యమిత్ర గ్రూపులకు ఇచ్చిన ఆయిల్ ఇంజిన్, పైపులు, స్ప్రింక్లర్లను వినియోగించి కాలువలు, బోరుబావులు, బోర్లు వివిధ రకాల నీటి వనరుల ద్వారా రక్షకతడులను ఇచ్చుకునేలా ప్రోత్సహించుట. ఫలితంగా గణనీయంగా పెరిగే పంటల దిగుబడులను ఇతర రైతులకు ప్రత్యక్షంగా క్షేత్ర సందర్శనగావించి రక్షకతడుల ప్రయోజనాలను ప్రతి రైతు గుర్తించే విధంగా అవగాహన కల్పించుట.
- మెట్ట రైతులు ప్రధాన పంట అయిన వేరుశెనగ కరువు వలన నష్టపోతున్న సమయంలో ప్రత్యామ్నాయ పంటలుగా మన సంస్థ నిర్దేశించిన నవధాన్యాల పంట నమూనాలను 20,000

ఎకరాలలో 10,000 మంది రైతులు వేసుకొనేలా ఫెసిలిటేట్ చేయడం వలన ఇంటి అవసరాలకు ధాన్యంతో పాటు, పశువుల మేత అందుతుంది తత్ఫలితంగా రైతుకు అదనపు ఆదాయం లాంటి ప్రయోజనాలు పొందుతారు.

- పశువులకు మేత సంవత్సరం పొడవునా అందేలా రైతులు బీడు భూముల్లో వివిధ రకాల గడ్డి పెంపకాలపై 230 మంది రైతులను 230 ఎకరాలలో ప్రోత్సహించాలి. వేసవి కాలంలో గడ్డిని నిల్వ చేసుకొనే పద్ధతులపై 230 మంది రైతులను ప్రోత్సహించాలి. ఈ కార్యక్రమం వలన పశుపోషణ భారంగా కాకుండా పశుపోషణ ద్వారా అదనపు ఆదాయాన్ని పొందునట్లు ప్రోత్సహించవలయును.
- వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మన గ్రూపులలో విస్తృతంగా చర్చిస్తూ, సభ్యులకు అవసరమైన పథకాలు అందుకునేలా ఆయా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునేలా ఫెసిలిటేట్ చేయడం వలన ఎక్కువ మంది గ్రూపు సభ్యులు లబ్ధిపొంది ఆదాయాన్ని పెంచుకోగలుగుతారు.

**3. విభిన్న జీవనోపాధులుః**

- విభిన్న జీవనోపాధుల కోసమై సస్యమిత్ర గ్రూపుల పొదుపుల నుండి ప్రతి నెల వ్యవసాయేతర ఆదాయ మార్గాలను గ్రూపు సభ్యులు అందుకునేలా ఫెసిలిటేట్ చేయాలి. ఎంటర్ప్రైజెస్ల ద్వారా వార్షిక సంవత్సరానికి గ్రూపుకు కనీసం 10 మంది గ్రామీణ యువతకు ఋణ సౌకర్యం కల్పించి, ఆదాయ భద్రతా మార్గాలను ఫెసిలిటేట్ చేయాలి. ప్రాజెక్ట్ ఏరియాలో పొదుపుల నుండి 8500 మంది, మన సంస్థ నుండి చిన్న వ్యాపారాల ద్వారా 650 మందిని ప్రోత్సహించాలి.
- ప్రాజెక్ట్ ఏరియాలో ఈ సంవత్సరములో LMV – 400, HMV - 150 మంది యువతకు డ్రైవింగు శిక్షణల ద్వారా జీవనోపాధి కల్పించాలి.
- వ్యవసాయ అవసరాల నిమిత్తం, ఇతరత్రా అవసరాల నిమిత్తం గ్రామీణ ప్రాంతంలో మోటారు సైకిల్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో మోటారు సైకిలు రిపేరీ శిక్షణ కోసం 200 మంది యువతను గుర్తించి పంపించవలయును.
- ఒక కుటుంబానికి మూడుకు పైగా మొబైల్ ఫోన్లు వున్న నేపథ్యంలో యువతకు ఉపాధి అవకాశాలు వున్న మొబైల్ శిక్షణ కోసం 200 మంది యువతను గుర్తించి పంపించవలయును.
- RUDSETI, NUDGE, A.P.B.I.R.E.D మొదలగు ఇతర సంస్థల ద్వారా వివిధ రకాల జీవనోపాధుల శిక్షణల కోసం 200 మంది గ్రామీణ యువతను గుర్తించి పంపించవలయును.

### 4. విధాన నిర్ణయాలు, ప్రజాభిప్రాయాన్ని మలుచుటః

- సస్యమిత్ర గ్రూపు సభ్యులైన వర్షాధార రైతు అదునులో విత్తుకొనేలా మన సంస్థ పరిచయం చేసిన రోవాటర్ సోయింగ్ (నీరు పోసి విత్తుకోవడం) ప్రదర్శనలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి విధాన నిర్ణయాలుగా తీసుకొని రావాలి. అందుకుగాను *AF* ప్రతినిధులమైన మనం క్షేత్రస్థాయిలో రోవాటర్ సోయింగ్ కార్యక్రమం నిర్వహించు సమయంలో ఆయా సంబంధిత శాఖల ఆయా స్థాయిల్లో ప్రభుత్వ అధికారులను ఆహ్వానించాలి. రైతుల అభిప్రాయాలను వారికి వినిపించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళేలా మనం పని చేయాలి. ప్రభుత్వ విధాన నిర్ణయాలుగా తీసుకొని రావడానికి మనం భావసారుప్యత వున్న ఇతరులు, పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేయాలి.
- బెట్ట సమయాలలో మెట్ట రైతు పంటను కాపాడుకోవడానికి మన సంస్థ కాంట్రిబ్యూషన్‌తో ఇచ్చిన ఆయిల్ ఇంజిన్, పైపులు, స్ప్రింక్లర్లను వినియోగించి కాలువలు, బోర్‌బావులు, బోర్లు వివిధ రకాల నీటి వనరుల ద్వారా పంటకు రక్షకతడులను ఇచ్చుకుంటున్న ప్రదర్శనలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి విధాన నిర్ణయాలుగా తీసుకొని రావాలి. ఇందుకు గాను రక్షకతడులు ఇచ్చుకుంటున్న సమయంలో ఆయా సంబంధిత శాఖల ఆయా స్థాయిల్లో వున్న ప్రభుత్వ అధికారులను ఆహ్వానించాలి. రైతుల అభిప్రాయాలను వారికి వినిపించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళేలా మనం పనిచేయాలి. ఈ అంశంపై పనిచేస్తున్న భావసారుప్యత వున్న సంస్థలతో కలిసి పనిచేసి ప్రభుత్వ విధాన నిర్ణయాలుగా మన సంస్థ కృషి చేయాలి.
- జూన్ 17న నిర్వహించే ఎడారీ నివారణ దినోత్సవంలో వర్షాధార రైతు పంట కాలంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంస్థ పరిచయం చేసిన, చేస్తున్న క్రొత్త టెక్నాలజీని స్టాల్స్‌లలో ఏర్పాటు చేసి ప్రభుత్వము దృష్టికి తీసుకొని వెళ్ళడం. మెట్ట రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సదస్సులో మాట్లాడించడం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళడం.
- మార్చి “8” అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలలో వ్యవసాయంలో మహిళల పాత్ర ఏ స్థాయిలో వుంది? వ్యవసాయ పనుల్లోనే మహిళలు భాగమవుతున్నారా? ఏ పంటలు పెట్టాలి అనే నిర్ణయాలలో కూడా మహిళలు భాగమవుతున్నారా? అనే అంశంపై చర్చలు, ప్రసంగాలు వుండాలి. రైతు అంటే పురుషుడు అనే సంబోధనే కాకుండా వ్యవసాయంలో ప్రధాన పాత్ర

పోషిస్తున్న మహిళను కూడా రైతు అని ప్రభుత్వం గుర్తించి, గుర్తింపు కార్డులను ఇచ్చే విధంగా భావసారుప్యత వున్న ఇతర సంస్థలతో కలిసి పని చేయాలి.

## వ్యూహము

- సస్యమిత్ర గ్రూపు నాయకత్వంలోనే గ్రూపు అవసరాల నుండి రూపొందించిన కార్యక్రమాలు, *A.F, RDT*, ప్రభుత్వ విభాగాలు, ఇతర సంస్థల నుండి వచ్చిన కార్యక్రమాలను అమలు చేసేలా *SMG, GSMS*, *MSMS* మరియు *MACS* వ్యవస్థలను క్రమబద్ధీకరించాలి, స్థిరీకరించాలి. *SMG, GSMS, MSMS* లీడర్లకు గ్రూపు నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, జెండర్‌పై అవగాహన కలిగించాలి. ఈ అంశాలపై మనం అవగాహనను కలిగి వుండాలి. సస్యమిత్ర గ్రూపు నాయకత్వంలోనే కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరిగేలా వారు స్పష్టమైన ప్రణాళికను రూపొందించేలా మన ఆలోచన విధానము, మన ప్రణాళిక వుండాలి.
- MACS డైరెక్టర్‌లకు సమావేశాల నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, జెండర్‌పై, వ్యాపార ప్రణాళికలపై అవగాహన కలిగించాలి. మాక్స్‌లు వ్యాపార దృక్పథంతో ఆలోచింపజేసి వ్యాపారాలు చేసి లబ్ధి పొందేలా చేయడం.
- మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను పరిశోధించి వ్యాప్తి చేయడంలో భాగంగా మెట్ట వ్యవసాయంలో స్థిర ఆదాయం పొందే దిశగా శ్రద్ధా, ఆసక్తి వున్న సస్యమిత్ర గ్రూపు సభ్యులు మన సంస్థ ఫెసిలిటేషన్‌తో మేలి రకం విత్తనాలు పొంది, మన సంస్థ పరిచయం చేసిన టెక్నాలజీని ఉపయోగించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి పొందిన సత్ఫలితాల ప్రభావంతో మిగిలిన సస్యమిత్ర గ్రూపు సభ్యులు కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొంది వ్యవసాయంలో స్థిర ఆదాయాన్ని పొందేలా ఫెసిలిటేట్ చేయాలి.
- నీటి పారుదల రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొంది వ్యవసాయంలో స్థిర ఆదాయాన్ని పొందేలా ఫెసిలిటేట్ చేయాలి.
- మెట్ట రైతులు వ్యవసాయంతో పాటు విభిన్న జీవనోపాధుల అవకాశాలను అందుకోవడం వలన కుటుంబానికి అదనపు ఆదాయం పొందడం. గ్రామీణ మహిళలు గార్మెంట్‌లో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేలా కళ్యాణదుర్గంలో మన సంస్థ ఏర్పాటు చేసిన గార్మెంట్ యూనిట్‌కు ఇతర సంస్థల సమన్వయంతో పనిచేయడం. మనం పనిచేస్తున్న ఇతర మండలాలలో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించడంలో భాగంగా భావసారుప్యత వున్న

సంస్థలతో కలిసి పనిచేయడం. ఫలితంగా అధిక సంఖ్యలో గ్రామీణ మహిళలు ఉపాధి పొంది ఆర్థికంగా ప్రయోజనం పొందడం.

- విభిన్న జీవనోపాధుల అవకాశాలను అందుకునేలా గ్రూపు సభ్యులు SMG పొదుపుల నుండి అప్పులు తీసుకొని చిన్న వ్యాపారాలు చేసుకోవడం ద్వారా ఆదాయం, అదనపు ఆదాయం పొందడం.
- పశుపోషణ ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడానికి బ్యాంక్‌ల అనుసంధానముతో అప్పులు తీసుకోవడం, పాడి తెచ్చుకోవడం. పశుపోషణ ద్వారా పాల వ్యాపారము చేసుకోవడంతోపాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించుకోవడానికి పశుపోషణ ప్రయోజనకరంగా వుండి ఆర్థికంగా లబ్ధిపొందడం.
- గ్రూపు సభ్యులు విభిన్న జీవనోపాధులు చేసుకోవడానికి మన సంస్థ నామమాత్రం వడ్డీతో రూ. 5000/ అప్పుగా ఇచ్చి ప్రోత్సహిస్తోంది.
- LMV, HMV, మొబైల్ సర్వీస్, టూవీలర్ మెకానిజం శిక్షణలను గ్రామీణ యువతకు ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.అధిక సంఖ్యలో యువత స్వతంత్రంగా జీవనోపాధులు చేసుకోవడానికి, ఏదైన కంపెనీలలో ఉపాధి పొందేలా ఫెసిలిటేట్ చేస్తోంది. శిక్షణల ఫలితంగా అధిక సంఖ్యలో గ్రామీణ యువతఉపాధి పొంది ఆర్థికంగా ప్రయోజనం పొందడం.
- భావసారుప్యత కలిగిన సంస్థలైన RUDSETI, NUDGE FOUNDATION, A.P.B.I.R.E.D ద్వారా వివిధ రకాల జీవనోపాధుల శిక్షణలు గ్రామీణ యువతకు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం.
- మన సంస్థ లక్ష్య ప్రజలైన SMG సభ్యులు సంస్థ కార్యక్రమాల వలన ఆర్థికంగా లబ్ధిపొందిన వారి విజయ గాథలను ప్రచురిస్తూ పత్రిక నిర్వహించడం ద్వారా మరింత మంది ప్రేరణ కలిగించడం, ప్రభావితం చేయడం.

# కార్యక్రమాలు- వివరణ

**1.ప్రాజెక్ట్ కార్యక్రమాలు**

**1.1. కార్యక్రమము:ప్రజాసంఘాలను బలోపేతము చేయుట.**

**1.1.A. సి.బి.ఓ. సమావేశాలు**

**1.1.A.1 కార్యక్రమము: SMG సమావేశాలు.**

**ఉద్దేశ్యము:** SMGలలో పంచసూత్రాలు తప్పని సరిగాపాటిస్తూ గ్రూపు సభ్యులందరూ సమావేశాలు నిర్వహించుకుంటూ, వారి సమస్యలను చర్చించి, విశ్లేషించి పరిష్కార దిశగా కార్యక్రమాలు రూపొందించుకొని అమలు చేస్తూ, అనుభవాలతో పాఠాలు నేర్చుకుంటూ, వ్యవసాయం మరియు వ్యవ సాయేతర ఉపాధులను సుస్థిర జీవనోపాధులుగా చేసుకోవడము.

**విధానము:** పంచసూత్రాల కట్టుబాట్లతో ఏర్పరిచిన SMGలలో పుస్తక నిర్వహణ కోసం బుక్‌కీపర్‌ను ఏర్పాటు చేసుకొని, కన్వీనర్, కోకన్వీనర్ ఆధ్వర్యంలో గ్రూపు సభ్యులకు అవసరమైన అజెండా అంశాలతో వందశాతం హాజరుతో ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి. గ్రూపు పొదుపుల నుండి, గ్రూపు మానవ వనరుల నుండి ఏమి అవకాశాలు ఉన్నాయి? ప్రభుత్వం, RDT, AF ఇతర సంస్థల నుండి ఏమి అవకాశాలు ఉన్నాయి? అని గ్రూపు సభ్యుల వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధుల అనుబంధ విషయాలతో పాటు, గ్రూపు సభ్యుల కుటుంబంలోని విద్యార్థి, యువత అనుబంధ విషయాలను గ్రూపు మీటింగ్‌లలో చర్చించేలా STO ఫెసిలిటేట్ చేయాలి. ప్రతి అజెండా అంశాలపై సభ్యుల అభిప్రాయాలకు, సూచనలకు విలువ ఇస్తూ, చర్చించి నిర్ణయాలను తీర్మానించాలి. గ్రూపు తీసుకున్న నిర్ణయాలను అమలు చేసుకునే స్థాయికి సభ్యులు ఎదగడంలో STO ఫెసిలిటేట్ చేయాలి. సభ్యుల అభిప్రాయాలు, సూచనలు సంస్థకు మరియు సంస్థ నుండి వచ్చే సమాచారం సభ్యులకు మధ్య మంచి సమాచార వారధి ఏర్పరచాలి. చర్చలు, తీర్మాణాలు మినిట్స్‌లో స్పష్టంగా వ్రాయాలి, వ్రాసిన తీర్మాణాలను సభ్యులకు చదివి వినిపించాలి. SMG సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతకాలు చేసేలా STO ఫెసిలిటేట్ చేయాలి. గ్రూపు సభ్యుల పంట భూములు కన్వీనర్, కోకన్వీనర్‌తో పాటు STOలు తప్పని సరిగా చూసి వుండవలెను. సంస్థ ఇచ్చిన SMGల నిర్వహణకు సంబంధించిన గైడ్‌లైన్స్ / సర్కులర్‌లను గ్రూపు సభ్యులు విధిగా పాటించేలా STO ఫెసిలిటేట్ చేయాలి. మినిట్స్‌ను, మీటింగు ఫోటోలను, PME ఇచ్చిన యస్.యం.జి ఫార్మెట్‌ను పూర్తి చేసి మండలము వాట్సాప్ గ్రూపులో STOలు పంపవలెను. వాటిని MTL's ప్రాజెక్ట్ కమిటీ వాట్సాప్ గ్రూపులో పంపవలెను. అంతేకాకుండా అన్ని క్లస్టర్ల నుండి వచ్చిన యస్.యం.జి డేటాను

ఎప్పటికప్పుడు మండల ఆఫీసులో కంప్యూటరీకరణ చేయవలెను. గ్రూపు సభ్యులు ప్రతిపాదించిన కొత్త అంశాలు all staff meeting / core teamలలో MTL's చర్చించవలెను.

**ప్రణాళిక: ఎస్.ఎమ్.జి. సమావేశాలు గ్రామస్థాయిలో ప్రతి నెల పొదుపుల, అప్పుల నిర్వహణకై ఒక మీటింగ్ నిర్వహణ, తీర్మాణాల అమలు ప్రణాళికలో భాగంగా రెండవసారి మీటింగ్ నిర్వహించాలి. మొత్తంగా ప్రతి నెలలో రెండు మీటింగ్‌లు తప్పనిసరిగా నిర్వహించాలి. అవసరాన్ని బట్టి అదనపు గ్రూపు మీటింగ్‌లు నిర్వహించాలి. గ్రూపు సభ్యులు చేసుకున్న నిర్ణయాలు అమలులో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, నిర్ణయాలు సకాలంలో అమలయ్యేలా STOలు పెసిలిటేట్ చేయాలి. MTL's బాధ్యతగా పర్యవేక్షించాలి.**

**జూన్ 2019 లోపు ప్రతి క్లస్టరులో 10 గ్రూపుల చొప్పున ప్రతి మండలములో 50 గ్రూపులను "A" గ్రేడ్‌లో నిర్వహించుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. సెప్టెంబర్ 2019 నాటికి ప్రతి మండలములో అన్ని గ్రూపులు "A" గ్రేడ్‌లో నిర్వహించుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. మన సంస్థ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం SMG లను ఆడిటింగ్ చేసి "A" గ్రేడ్‌లో గ్రూపులు ఉన్నట్టు నిర్ధారణ చేసుకోవాలి.**

### 1.1.A.2. కార్యక్రమము: జి.ఎస్.ఎమ్.ఎస్. సమావేశాలు.

**ఉద్దేశ్యము:** GSMSలలో రాజీలేని సూత్రాలను పాటిస్తూ సమావేశాలు నిర్వహించుకుంటూ, గ్రామంలోని SMGలను నిర్వహించుకోవడంలో, సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, విశ్లేషించి పరిష్కార దిశగా కార్యక్రమాలు రూపొందించుకొని అమలు చేస్తూ, అనుభవాలతో పాఠాలు నేర్చుకుంటూ, వ్యవసాయం మరియు వ్యవసాయేతర ఉపాధులను సుస్థిర జీవనోపాధులుగా చేసుకోవడము.

**విధానము:** రాజీలేని సూత్రాలతో, కట్టుబాట్లతో ఏర్పరిచిన GSMSలలో పుస్తక నిర్వహణ కోసం బుక్‌కీపర్‌ను ఏర్పాటు చేసుకొని, కన్వీనర్, కోకన్వీనర్ ఆధ్వర్యంలో గ్రూపు సభ్యులకు అవసరమైన అజెండా అంశాలతో వంద శాతం హాజరుతో ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి. గ్రామస్థాయిలో అవకాశామున్న విభిన్న జీవనోపాధులు ఏర్పాటు చేసే దిశగా GSMS ప్రణాళిక వుండాలి. గ్రూపు మానవ వనరుల నుండి ఏమి అవకాశాలు ఉన్నాయి? ప్రభుత్వం, RDT, AF ఇతర సంస్థల నుండి ఏమి అవకాశాలు ఉన్నాయి? అని గ్రూపు సభ్యుల వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధుల అనుబంధ విషయాలతోపాటు, గ్రూపు సభ్యుల కుటుంబంలోని విద్యార్థి, యువత అనుబంధ విషయాలను GSMS మీటింగ్‌లలో చర్చించేలా STO ఫెసిలిటేట్ చేయాలి. ప్రతి అజెండా అంశాలపై సభ్యుల అభిప్రాయాలకు, సూచనలకు విలువ ఇస్తూ, చర్చించి నిర్ణయాలను తీర్మాణించాలి. GSMS తీసుకున్న నిర్ణయాలను అమలు చేసుకునే స్థాయికి సభ్యులు ఎదగడంలో STO ఫెసిలిటేట్

చేయాలి. గ్రామంలో నిర్వహించుకుంటున్న SMGలలోని సభ్యుల అభిప్రాయాలు, సూచనలు సంస్థకు మరియు సంస్థ నుండి వచ్చే సమాచారం సభ్యులకు మధ్య మంచి సమాచార వారధి ఏర్పరచాలి. చర్చలు, తీర్మాణాలు మినిట్స్‌లో స్పష్టంగా వ్రాయాలి, వ్రాసిన తీర్మాణాలను సభ్యులకు చదివి వినిపించాలి. సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతకాలు చేసేలా STO ఫెసిలిటేట్ చేయాలి. సంస్థ ఇచ్చిన GSMSల నిర్వహణకు సంబంధించిన గైడ్‌లైన్/ సర్క్యులర్‌ల ప్రకారం GSMSకు హాజరయ్యే SMG ఉపగ్రూపు లీడర్లతో పాటుకన్వీనర్, కోకన్వీనర్‌లు విధిగా పాటించేలా STO ఫెసిలిటేట్ చేయాలి. GSMS కన్వీనర్, కోకన్వీనర్ గ్రామ నివేదికతో MSMS సమావేశానికి హాజరయ్యేలా ఫెసిలిటేట్ చేయాలి. మినిట్స్‌ను, మీటింగు ఫోటోలను మండలము వాట్సాప్ గ్రూపులో STOలు పంపవలెను. వాటిని MTL's ప్రాజెక్ట్ కమిటీ వాట్సాప్ గ్రూపులో పంపవలెను. గ్రూపు సభ్యులు ప్రతిపాదించిన కొత్త అంశాలు all staff meeting / core teamలలో MTL's చర్చించాలి.

**ప్రణాళికః GSMS సమావేశాలు నెలకు ఒకటి తప్పని సరిగా నిర్వహించుకొనేలా, గ్రామ సస్యమిత్ర సమాఖ్య ఆధ్వర్యంలోనే గ్రామంలోని కార్యక్రమాలను అమలు చేసేదిశగా ప్రణాళిక రూపొందించుకోవాలి. ఇందుకుగాను అదనపు మీటింగ్‌లు ఏర్పాటు చేయాలి. గ్రామంలోని SMGల నిర్వహణపై పర్యవేక్షణ వుండాలి. పారదర్శకతతో కార్యక్రమాలను అమలు చేసేలా ప్రణాళిక వుండాలి. గ్రూపు సభ్యులు చేసుకున్న నిర్ణయాలు అమలులో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, నిర్ణయాలు సకాలంలో అమలయ్యేలా STOలు పెసిలిటేట్ చేయాలి. MTL's బాధ్యతగా పర్యవేక్షించాలి.**

**జూన్ 2019 లోపు క్లస్టర్‌కు 3 GSMSల చొప్పున ప్రతి మండలములో 15 – 21 GSMS లు "A" గ్రేడ్‌లో నిర్వహించుకునేలా, సెప్టెంబర్ 2019 లోపు 8 మండలాలలో అన్ని GSMSలు "A" గ్రేడ్‌లో నిర్వహించుకునేలా ఫెసిలిటేట్ చేయాలి. మన సంస్థ ఇచ్చిన గ్రేడ్‌ల గైడ్‌లైన్స్ ప్రకారం "A" గ్రేడ్‌లో వున్నాయని నిర్ధారించుకోవలెను.**

### 1.1.A. 3.కార్యక్రమము : ఎమ్.ఎస్.ఎమ్.ఎస్. సమావేశాలు.

**ఉద్దేశ్యముః** మండల సస్యమిత్ర సమాఖ్య ప్రతి నెల క్రమం తప్పకుండా రాజీలేని సూత్రాలతో మీటింగ్ నిర్వహించుకోవలెను. మండలములోని గ్రామ సస్యమిత్ర సమాఖ్యల పని నివేదికలను సమీక్షించి, గ్రామ సస్యమిత్ర సమాఖ్యలను వ్యవసాయం మరియు విభిన్న జీవనోపాధుల అంశాలపై గైడ్ చేసే విధంగా *MSMS* నాయకత్వం వుండి, కార్యక్రమాలు రూపొందించుకొని అమలు చేస్తూ, అనుభవాలతో పాఠాలు నేర్చుకుంటూ, వ్యవసాయం మరియు వ్యవసాయేతర ఉపాధులను సుస్థిర జీవనోపాధులుగా చేసుకోవడము.

**విధానము:** రాజీలేని సూత్రాలతో, కట్టుబాట్లతో ఏర్పరిచిన *MSMS*లలో పుస్తక నిర్వహణ కోసం సభ్యుల నుండే ఒకరిని మినిట్స్ వ్రాయడానికి బుక్‌కీపర్‌గా ఏర్పాటు చేసుకొని, కన్వీనర్, కోకన్వీనర్ ఆధ్వర్యంలో సస్యమిత్ర గ్రూపు సభ్యుల అవసరమైన అజెండా అంశాలతో వంద శాతం హాజరుతో ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి. GSMS గ్రామ నివేదికలను సమీక్షించి మండలస్థాయిలో అవకాశామున్న విభిన్న జీవనోపాధుల ఏర్పాటు, మార్కెట్ కల్పించే దిశగా MSMS ప్రణాళిక వుండాలి. గ్రూపు మానవ వనరుల నుండి ఏమి అవకాశాలు ఉన్నాయి? ప్రభుత్వం, RDT, AF ఇతర సంస్థల నుండి ఏమి అవకాశాలు ఉన్నాయి? అని గ్రూపు సభ్యుల వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధుల అనుబంధ విషయాలతో పాటు, గ్రూపు సభ్యుల కుటుంబంలోని విద్యార్థి, యువత అనుబంధ విషయాలను MSMS మీటింగ్‌లలో చర్చించేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో జరగబోయే జాతరలు, పరసలలో చిన్న వ్యాపారాలు నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకునేలా STO, MTL ఫెసిలిటేట్ చేయాలి.

ప్రతి అజెండా అంశాలపై సభ్యుల అభిప్రాయాలకు, సూచనలకు విలువ ఇస్తూ, చర్చించి నిర్ణయాలను తీర్మాణించాలి. MSMS తీసుకున్న నిర్ణయాలను అమలు చేసుకునే స్థాయికి సభ్యులు ఎదగడంలో MTL ఫెసిలిటేట్ చేయాలి. గ్రామ నివేదికల ద్వారా తెలియ జేసిన సభ్యుల అభిప్రాయాలు, సూచనలు సంస్థకు మరియు సంస్థ నుండి వచ్చే సమాచారం సభ్యులకు మధ్య మంచి సమాచార వారధి ఏర్పరచాలి. చర్చలు, తీర్మాణాలు మినిట్స్‌లో స్పష్టంగా వ్రాయాలి, వ్రాసిన తీర్మాణాలను సభ్యులకు చదివి వినిపించాలి. సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతకాలు చేసేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. సంస్థ ఇచ్చిన MSMSల నిర్వహణకు సంబంధించిన గైడ్‌లైన్/ సర్కులర్‌ల ప్రకారం MSMSకు హాజరయ్యే సభ్యులు (GSMS కన్వీనర్, కోకన్వీనర్) విధిగా పాటించేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. MSMS కన్వీనర్, కోకన్వీనర్ మండల నివేదికతో ASMS సమావేశానికి హాజరయ్యేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. మినిట్స్‌ను, మీటింగు ఫోటోలను MTL's ప్రాజెక్ట్ కమిటీ వాట్సాప్ గ్రూపులో పంపవలెను. గ్రూపు సభ్యులు ప్రతిపాదించిన కొత్త అంశాలు all staff meeting/ core teamలలో MTL's చర్చించాలి.

**ప్రణాళిక: MSMS సమావేశాలు మండల స్థాయిలో నెలకు ఒక సారి రాజీలేని సూత్రాలు అమలు చేస్తూ సమావేశం నిర్వహించవలెను. అవసరాన్ని బట్టి అదనపు సమావేశాలు ఏర్పాటు చేసుకోవలెను. MSMSకు హాజరయ్యే GSMS లీడర్లు ఆ గ్రామ సస్యమిత్ర గ్రూపును స్వయం నియంత్రన దిశగా నడిపించేలా ప్రణాళిక చేసుకొనేలా STO & MTL ఫెసిలిటేట్ చేయవలెను. ఈ మీటింగ్‌లకు MTL ప్రభుత్వ అధికారులను, ఇతర సంస్థల నుండి ప్రతినిధులను పిలవాలి, మాట్లాడించాలి. ఆ నెలలో ప్రభుత్వ కార్యక్రమాలు ఏమి వున్నాయో? మనం పనిచేసే గ్రామాలలో ఇతర సంస్థల నుండి ఏ కార్యక్రమాలు ఉన్నాయో? ఆ పథకాలు**

మన సభ్యులు లబ్ధిపొందేలా ప్లాన్ చేయాలి. MSMS పర్యవేక్షించేలా ప్లానింగ్ వుండాలి, ఆ మండలానికి సంబంధించిన ఎమ్.టి.ఎల్. బాధ్యత వహిస్తారు.

జూలై 2019 లోపు 8 మండలాల MSMS సమావేశాలలో ప్రతి మండలము నుండి కనీసం 15 -21 GSMS లు "A" గ్రేడ్‌లో నిర్వహించుకుంటున్న రిపోర్టును, సెప్టెంబర్ 2019 లోపు 8 మండలాలలో అన్ని GSMS లు "A" గ్రేడ్‌లో నిర్వహించు కుంటున్నట్లు MSMSలో GSMSలు చేసే రిపోర్టు ద్వారా వారి కార్యక్రమాల ప్రగతి ద్వారా తెలుసుకోవడం. గ్రామ స్థాయి గ్రూపుల నిర్వహణను పర్యవేక్షించాలి. సంస్థ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం MSMS "A" గ్రేడ్‌లో వున్నదని నిర్ధారించుకోవలెను.

మాక్స్ పాలకవర్గ సమావేశం:

ఉద్దేశ్యము: FPO పాలకవర్గ సభ్యులు మండల మాక్స్‌ను వ్యాపార దృక్పథంతో ప్రణాళికలు తయారు చేసి, వాటిని అమలు పరుస్తూ ఆర్థికంగా ప్రయోజనం పొందడంలో భాగంగా ప్రతి నెల పాలకవర్గ సభ్యుల సమావేశాన్ని నిర్వహించుకోవడం.

విధానం: ప్రతి నెల పాలకవర్గ సభ్యుల సమావేశం యం.యస్.యం.యస్‌తో పాటు నిర్వహించుకొనేలా CB & ID కోఆర్డినేటర్ గారు గైడెన్స్ ప్రకారం యఫ్.పి.ఓ మేనేజర్ పర్యవేక్షణలో సి.ఈ.ఓ వ్యక్తిగత బాధ్యతతో MTL, VCL, VCO, STO లను సమన్వయంతో ఫెసిలిటేట్ చేయాలి. ప్రతి సమావేశానికి CB & ID కోఆర్డినేటర్ గారు, SADL ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారు, FPO మేనేజర్, VCM గారు హాజరై అజెండా వారిగా సమావేశములో చర్చలు చేసి తీర్మాణాలు చేయాలి. తీర్మాణాలు అమలుపరిచే బాధ్యత FPO మేనేజర్, యం.టి.యల్ తీసుకోవాలి. పర్యవేక్షణను పాలకవర్గ సభ్యులు తీసుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి.

ప్రణాళిక: APMAS సహకారంతో FPO లు వ్యాపార ప్రణాళికలు రూపొందించుకునేలా NABARD నుండి 5 మాక్స్‌లకు బడ్జెట్ సపోర్ట్, SADL నుండి 4 మాక్స్‌లకు బడ్జెట్ సపోర్ట్ అందిస్తోంది.

## 1.1. A.4. కార్యక్రమము: అత్యున్నత సస్యమిత్ర సమాఖ్య (ఏ.ఎస్.ఎమ్.ఎస్) సమావేశాలు.

**ఉద్దేశ్యము:** జిల్లాలో మన సంస్థ పని చేస్తున్న ప్రాజెక్ట్ ఏరియా గ్రామాలలో SMG, GSMS, MSMS సమావేశాలు నిర్వహిస్తూ, గ్రూపులలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి, విశ్లేషించి, వాటిని అధిగమించడానికి అనుగుణమైన కార్యక్రమాలు రూపొందించడం, అమలు చేయడం. ఈ క్రమంలో అనుభవం నుండి పాఠాలు నేర్చుకుంటూ, ఆర్థిక సాధికారత సాధిస్తూ వ్యవసాయాన్ని మరియు ఇతర జీవనోపాధులను సుస్థిర జీవనోపాధులుగా చేసుకోవడము.

**విధానము:** సమయానికి అవసరమైన అజెండా అంశాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి అత్యున్నత సస్యమిత్ర సమాఖ్య (ఏ.ఎస్.ఎమ్.ఎస్) సమావేశాలు సంవత్సరములో 4 నిర్వహించాలి.

**చేయవలసిన పనులు:**

1. సంవత్సరానికి కావలసిన ప్రణాళిక తయారు చేయడం.
2. కార్యక్రమాల అమలు చేయించడంలో గ్రామ స్థాయిల్లో సహకారం అందించడం.
3. వ్యవసాయానికి కావలసిన ప్రభుత్వ సహాయము గుర్తించి జిల్లా అధికారులతో చర్చించడం.
4. కార్యక్రమాలు అమలుపై పర్యవేక్షించడం, అమలు తీరులోని లోటుపాట్లను సంస్థ దృష్టికి తీసుకొని వెళ్ళడం.
5. ప్రభుత్వ వ్యవసాయ విధానాలను మరియు కార్యక్రమాలను సమీక్షించి, విధానాలలోని లోటుపాట్లను, అమలు తీరులో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, విధానాలు, కార్యక్రమాలు రైతుల కనుగుణంగా వుండునట్లు అధికారుల దృష్టికి తీసుకొనివెళ్ళడం.

**ప్రణాళికః ASMS సమావేశాలు ప్రాజెక్టు స్థాయిలో సంవత్సరానికి 4 నిర్వహించాలి. దీనికి SADL ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాధ్యత వహిస్తారు. అన్ని విభాగాలతో సమన్వయం చేసూకుంటూ ఈ సమావేశాలను నిర్వహిస్తారు.**

**మే, జూలై, అక్టోబర్, జనవరి నెలల్లో ASMS సమావేశాలు ప్రాజెక్ట్ స్థాయిల్లో 4 నిర్వహించాలి. సమావేశంలో ఆయా మండలాల ప్రతినిధులు నివేదికలు ప్రజెంట్ చేసేలా యం.టి.యల్ ఫెసిలిటేట్ చేయాలి. దీనిని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమన్వయం చేసుకోవాలి. రిపోర్టు ద్వారా వారి కార్యక్రమాల ప్రగతి, ఆ మండల సమాఖ్యల నిర్వహణ, పర్యవేక్షణ, ఏ గ్రేడ్‌లో సమాఖ్య వుందనేది తెలుసుకోవడం.**

## 1. 1.A.5.కార్యక్రమముః MSMS సభ్యులచే ఫీల్డ్ మానిటరింగ్.

**ఉద్దేశ్యముః** కార్యక్రామాల అమలుతో పాటుగా పర్యవేక్షణ బాధ్యతను MSMS లీడర్లు తీసుకొని సంస్థ ఆశయ దిశలో గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో గ్రూపు సమావేశాల నిర్వహణ, కార్యక్రమాల అమలులో ప్రగతిని పరిశీలించడం. సలహాలు, సూచనలు చేయడం. విజయవంతముగా నిర్వహించుకుంటున్న గ్రూపులను చూసిన ప్రభావంతో మిగిలిన గ్రూపులను నిర్వహించేలా లీడర్లు బాధ్యత వహించడం.

**విధానముః** ఒక మండలంలోని MSMS ఇతర గ్రామాలకు సంవత్సరంలో ఒకసారి మానిటరింగ్ (పర్యవేక్షణ)ను చేయాలి. అక్టోబరు నెలలో గ్రూపుల ఆధ్వర్యంలో అమలు చేసిన వ్యవసాయ కార్యక్రమాలను మానిటరింగ్ చేయాలి. సంస్థ SMG, GSMSలకు సంస్థ కాంట్రిబ్యూషన్‌తో ఇచ్చిన ఆస్తులు, రికార్డులను పరిశీలించాలి. గ్రూపు లీడర్ల ఆధ్వర్యంలో చేయించిన ప్రత్యామ్నాయ పంటల స్థితి గతులు, గ్రూపులు నిర్వహణపై మానిటరింగ్ చేయాలి.

**ప్రణాళిక:** MSMS సభ్యులు సంవత్సరానికి ఒక సారి గ్రామస్థాయిలో అమలు చేస్తున్న కార్యక్రమాలను మానిటరింగ్‌కి చేసేలా ప్రాజెక్టు కోఆర్డినేటరు బాధ్యత వహించాలి.

**అక్టోబర్ నెలలో MSMS సభ్యులతో ఒకసారి మానిటరింగ్ చేసేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. మానిటరింగ్ ద్వారా మండలములోని గ్రూపు లీడర్ల ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాల పర్యవేక్షణ, గ్రూపుల నిర్వహణ పరిశీలించి, నాణ్యతగా నిర్వహించుకోవడానికి సలహాలు, సూచనలు చేయడం. అక్టోబర్ మానిటరింగ్ అనంతరం అన్ని గ్రూపులు ఏ గ్రేడ్‌లో నిర్వహించుకుంటుంటారు. అధిక దిగుబడితో గ్రూపు సభ్యులు లబ్ధిపొంది వుంటారు. ప్రత్యామ్నాయ పంటల స్థితి, కావాల్సిన సహాయ సహకారాలు తెలుసుకొని వుంటారు. ఈ రిపోర్టు ఆధారంగా STO, MTL ప్రభుత్వ పథకాలు, ఇతర సంస్థలు, మన సంస్థ ద్వారా గ్రూపు సభ్యులు లబ్ధి పొందేలా ఫెసిలిటేట్ చేయాలి.**

## 1. 1.A.6.కార్యక్రమము: ASMS సభ్యులచే ఫీల్డ్ మానిటరింగ్.

**ఉద్దేశ్యము:** కార్యక్రమాల అమలుతో పాటుగా పర్యవేక్షణ బాధ్యతను ASMS లీడర్లు తీసుకొని సంస్థ ఆశయ దిశలో గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో గ్రూపు సమావేశాల నిర్వహణ, కార్యక్రమాల అమలులో ప్రగతిని పరిశీలించడం. సలహాలు, సూచనలు చేయడం. విజయ వంతముగా నిర్వహించుకుంటున్న గ్రూపులను చూసిన ప్రభావంతో మిగిలిన గ్రూపులను నిర్వహించేలా లీడర్లు బాధ్యత వహించడం.

**విధానము:** ఒక మండలంలోని ASMS ఇతర గ్రామాలకు సంవత్సరంలో ఒకసారి మానిటరింగ్ (పర్యవేక్షణ)ను చేయాలి. జనవరి నెలలో గ్రూపుల ఆధ్వర్యంలో అమలు చేసిన వ్యవసాయ కార్యక్రమాలను మానిటరింగ్ చేయాలి. సంస్థ SMG, GSMSలకు సంస్థ కాంట్రిబ్యూషన్‌తో ఇచ్చిన ఆస్తులు, రికార్డులను పరిశీలించాలి. గ్రూపు లీడర్ల ఆధ్వర్యంలో చేయించిన ప్రత్యామ్నాయ పంటల స్థితిగతులు, గ్రూపులు నిర్వహణపై మానిటరింగ్ చేయాలి.

**ప్రణాళిక: ASMS సభ్యులు సంవత్సరానికి ఒక సారి మానిటరింగ్‌కి చేసేలా ప్రాజెక్టు కోఆర్డినేటరు బాధ్యత వహించాలి.**

**జనవరి నెలలో ASMS సభ్యులతో ఒక సారి మానిటరింగ్ చేసేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. మానిటరింగ్ ద్వారా మండలములోని గ్రూపు లీడర్ల ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాల పర్యవేక్షణ, గ్రూపుల నిర్వహణ పరిశీలించి, నాణ్యతగా నిర్వహించుకోవడానికి సలహాలు, సూచనలు చేయడం. జనవరి నెలలో నిర్వహించే మానిటరింగ్ ద్వారా ప్రత్యామ్నాయ (చిరుధాన్యాల) పంటల స్థితి గతులు, దిగుబడి స్థితి గతులు తెలుసుకుంటారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో జరగబోయే జాతరలు, పరసలలో చిన్న వ్యాపారాలు నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకునేలా STO, MTL ఫెసిలిటేట్ చేయాలి.**

## 1.1.B: ప్రజాసంఘాలకు సామర్థ్యాల పెంపు:

## 1.1.B.1. కార్యక్రమము: ప్రజాసంఘాలు అనగా MSMS ప్రతినిధులకు శిక్షణలు.

**ఉద్ధేశ్యము:** గ్రూపుల నిర్వహణ, పర్యవేక్షణపై శిక్షణ ఇవ్వడం వలన వాటి నాయకత్వంలోనే అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునేలా, మెట్ట రైతులు కరువును ఎదుర్కొని వ్యవసాయంలో స్థిర ఆదాయాన్ని పొందే దిశగా ఏ.ఏఫ్ పరిచయం చేసిన టెక్నాలజీ పై, ZBNF పద్ధతులపై శిక్షణద్వారా తక్కువ పెట్టుబడితో అధికదిగుబడి పొందడానికి, MSMS లీడర్లలో నాయకత్వ సామర్థ్యాలు పెంచడానికి నాయకత్వం, నాయకత్వ లక్షణాలపై శిక్షణ, మహిళల పట్ల వివక్షత, వారికి వున్న అవకాశాలు, అన్ని స్థాయిలో వారి భాగస్వామ్యం పెంచే దిశగా జెండర్‌పై శిక్షణలు నిర్వహించాలి.

**విధానము:** మే నెలలో ఒక రోజు యం.యస్.యం.యస్ మీటింగ్ రోజే వ్యవసాయ టెక్నాలజీపై శిక్షణ నిర్వహించాలి. కరువును ఎదుర్కొనే పద్ధతులు, ZBNF పద్ధతులపై శిక్షణ నిర్వహించడం వలన తక్కువ పెట్టుబడితో అధికదిగుబడి పొందడానికి ఈ శిక్షణ ఉపయోగపడాలి. జనవరి, ఫిబ్రవరి నెలలలో నిర్వహించే రెండు రోజుల శిక్షణలలో లీడర్ల నాయకత్వ సామర్థ్యం పెంచడంలో భాగంగా నాయకత్వం, నాయకత్వ లక్షణాలపై అలాగే జెండర్ పై అవగాహన కలిగించాలి. గ్రూపుల నిర్వహణ, పర్యవేక్షణపై శిక్షణ ఇవ్వడం వలన వారి నాయకత్వంలోనే అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునేలా ఈ శిక్షణలు ఉపయోగపడాలి. రెండు రోజుల శిక్షణ అంశాలు, శిక్షణ అనంతరం ఏమి నేర్చుకొని వుంటారు అని అంచనా వుండాలి. సభ్యులందరికీ అనుకూలమైన సమయంలోనే ఈ శిక్షణలు నిర్వహించాలి. కోర్ గ్రూపులో చర్చించిన తరువాతనే తేదీలు ఖరారు చేయాలి.

**ప్రణాళిక: ఈ సంవత్సరము మండల స్థాయిలో రెండు సార్లు శిక్షణలు నిర్వహించాలి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారి గైడెన్స్‌లో మే నెలలో నిర్వహించే యం.యస్.యం.యస్ మీటింగ్‌లో మెట్ట వ్యవసాయ టెక్నాలజీ అంశము పై శిక్షణ ఇవ్వాలి. CB & ID కోఆర్డినేటర్ గారి గైడెన్స్ లో జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాయకత్వం, నాయకత్వ లక్షణాలు, జెండర్‌పై శిక్షణల ప్రణాళిక ఏర్పాట్లు MTL చేయాలి. సెంట్రల్ ఆఫీసు నుండి ఈ శిక్షణల నిర్వహణకు వ్యవసాయ టెక్నాలజీ అంశం పై శిక్షణకు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, రెండు రోజులు నిర్వహించే శిక్షణకు CB & ID కోఆర్డినేటర్ బాధ్యత వహిస్తారు.**

**MSMS సమావేశంలో సభ్యులతో చర్చించి సభ్యులకు అనువైన సమయంలో శిక్షణలు ఏర్పాటు చేయాలి. మే నెల చివరకు టెక్నాలజీపై శిక్షణ నిర్వహించాలి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాయకత్వం, నాయకత్వ లక్షణాలు, జెండర్‌పై శిక్షణలు పూర్తి చేయాలి.**

**1.1.B.2. కార్యక్రమము: సభ్యులకు గ్రామ స్థాయిలో శిక్షణ.**

**ఉద్దేశ్యము:** SMG, GSMS సభ్యులకు గ్రూపుల నిర్వహణ, పర్యవేక్షణ పై శిక్షణ ఇవ్వడం వలన వాటి నాయకత్వంలోనే అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునేలా, మెట్ట రైతులు కరువును ఎదుర్కొని వ్యవసాయంలో స్థిర ఆదాయాన్ని పొందే దిశగా ఏ.ఏఫ్ పరిచయం చేసిన టెక్నాలజీపై, ZBNF పద్ధతులపై శిక్షణ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందడానికి, నాయకత్వ సామర్థ్యాలు పెంచడానికి నాయకత్వం, నాయకత్వ లక్షణాలపై శిక్షణ, మహిళలకు వున్న అవకాశాలు, వారి పట్ల వివక్షత, అన్ని స్థాయిలో వారి భాగస్వామ్యం పెంచడానికి జెండర్‌పై శిక్షణలు నిర్వహించాలి.

**విధానము:** గ్రామస్థాయిలో శిక్షణలు ఏర్పాటు చేయాలి. సంవత్సరానికిఒకసారి శిక్షణను నిర్వహించాలి. 100 మంది సభ్యులకు గ్రామ స్థాయిలోనే ఎంపిక చేసిన అంశాలపై శిక్షణలు నిర్వహించాలి. STO & MTL శిక్షణలు నిర్వహించాలి. సెంట్రల్ ఆఫీసు నుండి ఈ శిక్షణల నిర్వహణకు CB & ID కోఆర్డినేటర్ బాధ్యత వహిస్తారు.

**ప్రణాళిక: సభ్యులకు గ్రామస్థాయిలో సంవత్సరానికి ఒకసారి శిక్షణ ఏర్పాటు చేయాలి. ఈ శిక్షణలు STO & MTL బాధ్యతగా నిర్వహించాలి. సెంట్రల్ ఆఫీసు నుండి ఈ శిక్షణల నిర్వహణకు CB & ID కోఆర్డినేటర్ బాధ్యత వహిస్తారు.**

**గ్రామస్థాయిల్లో శిక్షణలు మే, జూన్ నెలలలో పూర్తి చేసుకొనేలా MTL's, STOలను ఫెసిలిటేట్ చేయాలి.**

**1.1.B.3. సెంట్రల్ స్థాయిలో పొలంబడులు:**

**ఉద్దేశ్యము:** వాతావరణ, వ్యవసాయ పరమైన మార్పులు గమనిస్తూ, ఎప్పటికప్పుడు కొత్త అంశాలను టెక్నాలజీలను సిబ్బంది అవగాహన చేసుకుంటూ మన గ్రూపు సభ్యులైన రైతులకు అవగాహన కలిగిస్తూ మెట్ట వ్యవసాయంలో ఆదాయం పొందేలా ఈ పొలంబడులు నిర్వహించాలి. ఈ సంవత్సరము ZBNF పద్ధతిపై ప్రత్యేక దృష్టితో పొలంబడులను నిర్వహించాలి. గ్రామస్థాయిలో STO ప్రభావవంతంగా పొలంబడులు నిర్వహించడానికి వారి సామర్థ్యాన్ని పెంచేలా ఈ పొలంబడులు సెంట్రల్ స్థాయిలో నిర్వహించాలి.

**విధానము:** గ్రామ స్థాయిలో గ్రూపు సభ్యులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి *ZBNF* పద్ధతిపై ప్రత్యేక దృష్టితో పొలంబడులను నిర్వహించాలి. MTL's & STO's పొలంబడులు సమర్థవంతంగా నిర్వహించుకునేలా సెంట్రల్ ఆఫీసు నుండి శిక్షణలు ఇవ్వాలి. సెంట్రల్‌స్థాయి నుండి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారు రీసర్చ్ టీమ్, కె.వి.కె. పశుసంవర్ధక శాఖ, CSA మొదలగు సంస్థలతో సమన్వయం చేసుకొని ఈ శిక్షణలు నిర్వహించాలి.

ఆల్‌స్టాఫ్ మీటింగ్ సమయంలో ఈ పొలంబడులు నిర్వహించాలి. ఈ పొలంబడుల శిక్షణ ఎంతమందిని ప్రభావితం చేసింది? ఎంత మంది ఈ పద్ధతులను పాటిస్తున్నారు? ఎంత మంది ఏ రకమైన లబ్ధిపొందడం వలన గతం కంటే ప్రస్తుతం మెరుగైన ఆదాయం గ్రూపు సభ్యులు పొందగలిగినారు? అనే విషయాలను పరిశీలించాలి.

<u>ప్రణాళికః</u> సెంట్రల్ స్థాయిలో నెలకొకటిచొప్పున పొలంబడులు నిర్వహించాలి. ఈ పొలంబడుల నిర్వహణ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాధ్యత వహిస్తారు.

మే 2019 నుండి పొలంబడులు నిర్వహించాలి. MTL's & STO's గ్రామస్థాయిలో స్వతంత్రంగా **పొలంబడులు** నిర్వహించేలా అవగాహన పొందివుండాలి.

### 1.1. B. 4. క్లస్టరు పొలంబడులు

**ఉద్దేశ్యము :** వాతావరణ, వ్యవసాయ పరమైన మార్పులు గమనిస్తూ, ఎప్పటికప్పుడు కొత్త అంశాలను టెక్నాలజీలను మన గ్రూపు సభ్యులైన రైతులు అవగాహన చేసుకుంటూ మెట్ట వ్యవసాయంలో ఆదాయం పొందేలా ఈ పొలంబడులు నిర్వహించాలి. ఈ సంవత్సరము ZBNF పద్ధతిపై ప్రత్యేక దృ ష్టితో పొలంబడులను నిర్వహించాలి. ZBNF పద్ధతి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా ప్రయోజనం పొందగలరని నిరూపించాలి. ఈ పొలంబడులలో రైతులు పాల్గొని, ప్రత్యక్షంగా నిరూపించబడే ప్రయోగాలను తాము కూడా చేసి ఫలితాలను పొందాలి.

**విధానముః** గ్రామస్థాయిలో ఎంపిక చేసిన ఒక ప్లాటులో అవసరమయ్యే, సమయానికి (అదునులో) విత్తడము, రక్షకతడులు, సస్యరక్షణ, పోషకాల యాజమాన్యం లాంటి అన్ని అంశాలపై పని చేసి పంటను విజయవంతంగా పండించాలి. కనీసం 30 మంది రైతులు అనగా ఉపగ్రూపులీడర్లు, డెమో ప్లాట్ 10మంది రైతులు అన్ని పొలంబడులకు హాజరు కావాలి. దీని కోసం హాజరు పట్టికలో రైతు సభ్యుల హాజరు నమోదు చేయాలి. ప్రతి పొలంబడికి STO హాజరు కావాలి. అవసరమైన సమయంలో MTL హాజరై STOలు సమర్థవంతముగా పొలంబడులు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించాలి. పొలంబడికి ప్లాటు GSMS వారు ఎంపికను చేయాలి. వారి ఆధ్వర్యంలో యస్.టి.ఓలు నిర్వహించాలి. పొలంబడి నిర్వహించుటకు STO & MTLకు టేపు, లెన్స్, calculator వున్న బ్యాగ్‌లను సంస్థ ఇచ్చినది.

ప్రతి నెల రెండు పొలం బడులు నిర్వహించాలి. ఖరీఫ్‌లో 7, రబీలో 5 పొలంబడులు నిర్వహించాలి. పొలంబడి నిర్వహణ సమయంలో హజరైన ప్రతి ఒక్కరికి టీ స్నాక్స్ ఇవ్వడానికి గరిష్టంగా రూ. 500/- వరకు ఖర్చు చేయడానికి బడ్జెట్ కేటాయించబడింది.

ప్రణాళిక: గ్రామ / క్లస్టరు స్థాయిలో ఖరీఫ్ పంటకాలంలో నెలకు రెండు చొప్పున నెలకు 7 పొలంబడులు, రబీలో 5 పొలంబడులు నిర్వహించాలి. ఈ పొలంబడుల నిర్వహణ STO బాధ్యత వహిస్తారు. అవసరమైన సమయంలో MTL హాజరై STOలు సమర్థవంతముగా పొలంబడులు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించాలి. ప్రతి పొలంబడులు ఎప్పటికప్పుడు డాక్యుమెంటేషన్ చేసి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అందజేయవలెను.

జూన్ నెల నుండి పొలంబడులు నిర్వహించాలి. ఈ పొలంబడుల శిక్షణ ఎంతమందిని ప్రభావితం చేసింది? ఎంత మంది ఈ పద్ధతులను పాటిస్తున్నారు? ఎంత మంది ఏ రకమైన లబ్ధిపొందడం వలన గతం కంటే ప్రస్తుతం మెరుగైన ఆదాయం పొందగలిగినారు? అనే విషయాలను పరిశీలించాలి.

## 1.1. B.5 సంస్థ పరిచయం చేసిన టెక్నాలజీ వినియోగ ప్రదర్శనలపై ఫీల్డ్ డే:

**ఉద్దేశ్యము:** సంస్థ పరిచయం చేసిన టెక్నాలజీని వినియోగించుకొని, ZBNF పద్ధతులు పాటించి ఆర్థికంగా లబ్ధిపొందిన గ్రూపు సభ్యుల ప్లాట్‌లలో ప్రదర్శనల ద్వారా ఫీల్డ్ డే నిర్వహించి ఇతర రైతులను ప్రభావితం చేయడం.

**విధానం:** డెమోప్లాట్స్‌లలో గ్రూపు సభ్యులు అదునులో విత్తుకోవడం నుండి తడులు ఇచ్చుకొని పంటను కాపాడుకోవడం వరకు సంస్థ పరిచయం చేసిన టెక్నాలజీ వినియోగం వలన లబ్ధిపొందిన గ్రూపు సభ్యుల డెమో ప్లాట్‌లలో ఫీల్డ్ డేలు నిర్వహించాలి. ఈ ప్లాట్‌లలో పత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి ఇతర రైతులను ప్రభావితం చేసేలాగా ఫీల్డ్ డేలు నిర్వహించాలి. ఈ ఫీల్డ్ డేలు జి.యస్.యం.యస్ ఆధ్వర్యంలో యం.టి.యల్ సహకారంతో యస్.టి.ఓ ఫెసిలిటేషన్ చేయాలి. అవసరమైన సహకారాన్ని యం.టి.యల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారి నుండి పొందాలి.

**ప్రణాళిక:** అక్టోబర్, నవంబర్ నెలల్లో క్లస్టర్‌కు ఒక ఫీల్డ్ డేలు నిర్వహించాలి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మార్గదర్శకాల ప్రకారం యం.టి.యల్ సహకారంతో యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు.

అక్టోబర్, నవంబర్ నెలల్లో క్లస్టర్‌కు ఒక ఫీల్డ్ డేలు నిర్వహించాలి.

## 1.1.C. MACSల బలోపేతం

## 1.1.C.1 & 1.1.C.4: పాలకవర్గ సభ్యులకు మాక్స్ నిర్వహణ పై శిక్షణ - విజ్ఞాన యాత్ర:

**ఉద్దేశ్యం:** రాజీలేని సూత్రాలతో ఏర్పడిన మాక్స్ పాలకవర్గ సభ్యులకు సమావేశాల నిర్వహణ ప్రాముఖ్యత, విధులు, బాధ్యతలు, నాయకత్వ లక్షణాలపై, జెండర్‌పై శిక్షణలు పొందడం వలన మండల మాక్స్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో స్వతంత్రంగా వారే సమావేశాలు, సభలు నిర్వహించుకోవడం.

**విధానము:** రాజీలేని సూత్రాలతో ఏర్పడిన మండల మాక్స్ పాలకవర్గ సమావేశాలు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించుకొనేలా యఫ్.పి.ఓ సి.ఈ.ఓలు ఫెసిలిటేట్ చేయాలి. పదాధికారుల సామర్థ్యాన్ని పెంచడంలో భాగంగా సమావేశాల నిర్వహణ ప్రాముఖ్యత, విధులు, బాధ్యతలు, నాయకత్వ లక్షణాలపై, జెండర్‌పై శిక్షణలు నిర్వహించాలి. ఈ శిక్షణలు APMAS వారి సహకారంతో CB & ID కోఆర్డినేటర్ గైడెన్స్ ప్రకారం FPO మేనేజర్‌లు సి.ఈ.ఓలను సమన్వయం చేసుకొని నిర్వహిస్తారు.

**ప్రణాళిక: ఆగష్టు, సెప్టెంబర్ 2019 లలో మాక్స్ పాలకవర్గ సభ్యులకు సమావేశాల నిర్వహణ పై శిక్షణ & విజ్ఞాన యాత్రకు ప్రణాళిక చేసి పూర్తి చేయాలి.**

**ఆగష్టు, సెప్టెంబర్ 2019లలో మాక్స్ పాలకవర్గ సభ్యులకు సమావేశాల నిర్వహణపై శిక్షణ - విజ్ఞాన యాత్ర ప్రణాళిక యఫ్.పి.ఓ మేనేజర్‌లు ఆయా మండలాల యఫ్.పి.ఓ సి.ఈ.ఓలను సమన్వయం చేసుకొని నిర్వహించాలి. ఈ మొత్తం శిక్షణలు - విజ్ఞాన యాత్రల ప్రణాళికలను CB & ID కోఆర్డినేటర్ పర్యవేక్షిస్తారు.**

### 1.1.C.2 వ్యాపార ప్రణాళికలపై శిక్షణ:

**ఉద్దేశ్యం:** మండల మాక్స్ వాటాదారులకు అవసరమైన వినియోగాలపై యఫ్.పి.ఓల ఆధ్వర్యంలో వ్యాపార దృక్పథంతో ఆలోచించే విధంగా శిక్షణ ఇవ్వడం. తద్వారా యఫ్.పి.ఓ ఆధ్వర్యంలో రైతులకు సేవలు అందించడం, మండల మాక్స్‌లు ఆర్థిక ప్రయోజనం పొందడం.

**విధానం:** మండల మాక్స్ వాటాదారులకు అవసరమైన వినియోగాలపై యఫ్.పి.ఓల ఆధ్వర్యంలో వ్యాపార దృక్పథంతో ఆలోచించే విధంగా శిక్షణ ఇవ్వాలి. ఈ శిక్షణలకు మాక్స్ సి.ఈ.ఓలు ప్రణాళిక చేయాలి. మండల మాక్స్ పాలకవర్గ సమావేశాలలో ఏ రకమైన అవసరాలు రైతులకు వున్నాయనే అంశాలపై చర్చించి, అభిప్రాయాలు తీసుకోవాలి. ఒక క్లస్టరులో 5 మంది వాటాదారులను కలిసి వారికి వున్న అవసరాలు ఏమి? యఫ్.పి.ఓల ద్వారా ఏ రకమైన సేవలు కోరుతున్నారో సర్వే చేయడం. ఈ సర్వే APMAS సహకారంతో CB & ID కోఆర్డినేటర్ ప్రణాళికను రూపొందిస్తారు. గైడెన్స్‌లో యఫ్.పి.ఓ మేనేజర్‌ల సహకారంతో సి.ఈ.ఓలు మండల స్థాయిలో ఆ సంబంధిత సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలి. ఈ శిక్షణల పొందిన యఫ్.పి.ఓలు మండలాలలో వాటాదారులకు అవసరమైన వినియోగాలపై వ్యాపార ప్రణాళికలు రూపొందించి, కార్యక్రమాన్ని అమలు పరిచి, రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ఆర్థికంగా లబ్ధిపొందడం.

**ప్రణాళిక:** 9 మండల మాక్స్ పాలకవర్గ సభ్యులకు జూన్ 2019 నాటికి వ్యాపార ప్రణాళికలపై శిక్షణలు నిర్వహించాలి. ఈ శిక్షణలు CB & ID కోఆర్డినేటర్ గైడెన్స్‌లో యఫ్.పి.ఓ మేనేజర్‌లు ప్రణాళిక చేయాలి. సి.ఈ.ఓలు అమలు చేయాలి.

- నాబార్డు (NABARD) ప్రాజెక్ట్ క్రింద కళ్యాణదుర్గం, బెళుగుప్ప, కుందుర్పి, శెట్టూరు & ధర్మవరం మండలములో అజీవా ప్రాజెక్ట్ భూమాతా యఫ్.పి.ఓలకు వ్యాపార ప్రణాళికలపై శిక్షణలు ఇవ్వాలి, వ్యాపార ప్రణాళికలు రూపొందించాలి. CB & ID కోఆర్డినేటర్ గైడ్‌లైన్స్‌తో యఫ్.పి.ఓ మేనేజర్ బాధ్యత వహిస్తారు.
- SADL ప్రాజెక్ట్ క్రింద ధర్మవరం, రాప్తాడు, కూడేరు - ఆత్మకూరు మండలములలో యఫ్.పి.ఓలకు వ్యాపార ప్రణాళికలపై శిక్షణలు ఇవ్వాలి, వ్యాపార ప్రణాళికలు రూపొందించాలి. వ్యాపార ప్రణాళికలు వాల్యూచెయిన్ ప్రాజెక్ట్ మేనేజర్ నిర్వహించేలా CB & ID కోఆర్డినేటర్ గారు ఫెసిలిటేట్ చేయాలి.

## 1.1.C.6 & 1.1.C. 8 : MACS మహాసభల నిర్వహణ & ఆడిటింగ్

**ఉద్దేశ్యము :** ప్రతి వార్షిక సంవత్సరములో 8 మండల మాక్స్‌ల మహాసభలు, అజీవా ప్రాజెక్ట్ క్రింద భూమాతా మాక్స్ మహాసభ ఆగష్టు చివరకు పూర్తి చేయాలి. క్రొత్త పాలక వర్గాన్ని ఎన్నుకొని, వారి ఆధ్వర్యంలో సంవత్సర కార్యక్రమాలు నిర్వహించడం.

**విధానం:** ప్రతి వార్షిక సంవత్సరములో మండల మాక్స్‌ల మహాసభలు నిర్వహించాలి. దీనికి యఫ్.పి.ఓ మేనేజర్‌ల పర్యవేక్షణలో యఫ్.పి.ఓ సి.ఈ.ఓ బాధ్యత వహిస్తారు. మండల పాలకవర్గ సమావేశాలలో మహాసభల ఏర్పాటు చర్చించి, ప్రణాళిక రూపొందించడం. మహాసభ ఏర్పాటుకు సంబంధించి 20 రోజుల ముందు వాటాదారులందరికీ సమాచారం అందజేయాలి. మహాసభ నిర్వహణలో చర్చించే అజెండా విషయాలను వాటాదారులందరికీ ఇచ్చే నోటీసులో తెలియజేయాలి. అజెండా విషయాలలో రాబోవు సంవత్సర కార్యక్రమాల ప్రణాళిక, ఆడిటర్ నియామకం, మిగులు / లోటు పంపిణీ అంశాలు వుండాలి. మహాసభకు ముందు గత సంవత్సరమునకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల ఆడిటింగ్ పూర్తి చేయాలి. పాలకవర్గ సభ్యుల ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను తయారు చేసుకోవాలి. పాలకవర్గ సభ్యుల పదవీకాలాల జాబితా తయారు చేసుకొని ఆ సంవత్సరములో ఖాళీ అయ్యే స్థానాలకు క్రొత్త పాలకవర్గ సభ్యులను భర్తీ చేసుకొనే ప్రణాళిక తయారు చేసుకోవాలి. ఆడిటింగ్ నివేదికలను మహాసభలో ఆ మండల యఫ్.పి.ఓ కార్యదర్శి చదివి వినిపించాలి. మహాసభ ఆమోదం తీసుకోవాలి. ఆ మండల యఫ్.పి.ఓ అధ్యక్షురాలు మహాసభలో క్రొత్త పాలక వర్గాన్ని ప్రకటించి సభలోని సభ్యుల ఆమోదం తీసుకోవాలి.

ప్రణాళిక: కళ్యాణదుర్గం, బెళుగుప్ప, కుందుర్పి మరియు శెట్టూరు మండల మహాసభల యఫ్.పి.ఓ మేనేజర్, కూడేరు, ఆత్మకూరు, రాప్తాడు మరియు ధర్మవరం మండల మహాసభల యఫ్.పి.ఓ మేనేజర్ ఆ మండల యఫ్.పి.ఓ సి.ఈ.ఓల సమన్వయంతో నిర్వహణ ప్రణాళిక చేయాలి. ఆ మండల పాలకవర్గ సభ్యులు మహాసభలు నిర్వహించుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. ధర్మవరం మండలము అజీవా ప్రాజెక్ట్ భూమాతా మాక్స్ మహాసభ నిర్వహణ ప్రణాళికను అజీవా కోఆర్డినేటర్ చేస్తారు. పాలకవర్గ సభ్యులు మహాసభలు నిర్వహించుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. 9 మాక్స్‌ల మహాసభల ప్రణాళికలను CB & ID కోఆర్డినేటర్ గారు పర్యవేక్షిస్తారు.

మండల మాక్స్‌ల ఆడిటింగ్ లను CB & ID కోఆర్డినేటర్ పర్యవేక్షణలో యఫ్.పి.ఓ మేనేజర్‌లు అజీవా భూమాతా మాక్స్ ఆడిటింగ్‌ను అజీవా కోఆర్డినేటర్ జూన్ 2019 నాటికి పూర్తి చేయాలి. 9 మాక్స్‌ల మహాసభలు ఆగష్టు 2019 చివరకు పూర్తి చేయాలి.

### 1.1.C.7 : కస్టమ్ హైరింగ్ సెంటర్ :

ఉద్దేశ్యం : మండల స్థాయిలో రైతుకు అవసరమైన వ్యవసాయాధారిత పరికరాలైన సైకిల్ సీడర్/ సైకిల్ వీడర్, ఆక్వాప్లాంటర్, ఆయిల్ ఇంజన్‌లు, స్ప్రింక్లర్ సెట్స్, స్ప్రేయర్లు, విత్తనం, మూడు పొరల సంచులు, పండ్ల మొక్కలు మొదలగు సేవలు అందుబాటులో వుంచడం. తద్వారా మండల మాక్స్ ఆర్థిక ప్రయోజనం పొందడం.

విధానం: మండల స్థాయిలో ఆయా మండలాల రైతుల వ్యవసాయాధారిత సహకారాన్ని అందించడానికి కస్టమ్ హైరింగ్ సెంటర్‌లో రైతులకు ఏ అవసరాలు వున్నాయో మండల యఫ్.పి.ఓ మీటింగ్‌లలో చర్చించి నిర్ణయాలు చేయాలి. హైరింగ్ సెంటర్‌లో రైతుకు అవసరమైన పరికరాలతో పాటు సలహాలు కూడా అందించే సేవలు వుండేలా యఫ్.పి.ఓ సి.ఈ.ఓ ఫెసిలిటేట్ చేయాలి. కస్టమ్ హైరింగ్ సెంటర్‌లో నిర్వహించే సేవలకు సంబంధించి CB&ID కోఆర్డినేటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌తో సమన్వయం చేసుకొని యఫ్.పి.ఓ మేనేజర్‌లకు గైడెన్స్ ఇవ్వాలి.

ప్రణాళిక: వ్యాపార ప్రణాళికలో భాగంగా మండల మాక్స్‌లు క స్టమ్ హైరింగ్ సెంటర్‌ను నిర్వహించేలా యఫ్.పి.ఓ మేనేజర్‌లు, సి.ఈ.ఓలను సమన్వయం చేసుకొని ఫెసిలిటేట్ చేయాలి. దీనిని సెంట్రల్ ఆఫీసు నుండి CB & ID కోఆర్డినేటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌తో సమన్వయంతో పర్యవేక్షిస్తారు.

## MACS ద్వారా అమలు చేసే కార్యక్రమాలు

### 1.2 ZBNF పద్ధతుల ద్వారా సుస్థిర వ్యవసాయం:

#### 1.2.1. కార్యక్రమముః కరువును తట్టుకునేందుకు అవసరమైన పంటల సరళి మరియు యాజమాన్య పద్ధతులపై డెమోలు

**ఉద్దేశ్యము**: కరువు పరిస్థితులను తట్టుకునే మేలి రకాల విత్తనాలను గుర్తించి, వాటి విత్తనాలను సమయానికి గ్రూపు సభ్యులకు అందుబాటులో ఉంచాలి. విత్తన పంపిణీతో పాటు సాగు చేసుకొనేలా ఫెసిలిటేట్ చేయడం వలన ఈ మేలిరకం విత్తనాల ద్వారా అధిక దిగుబడి పొందిన రైతులను చూసి ఇతర రైతులు తెలుసుకొని, చేసుకోవాలి.

**విధానము**: కంది, జొన్న, కొర్ర, సజ్జ కరువును తట్టుకొనే వంగడాల విత్తనాలను KVK లాంటి పరిశోధన క్షేత్రాల నుండి కొనుగోలు చేసి, సంస్థ సబ్సిడీ అనగా సంస్థ నిర్దేశించిన ZBNF వ్యవసాయ పద్ధతులు పాటించే **ఒక్కొక్క ప్లాట్ 50 శాతం విత్తనం ఖర్చు సంస్థ కేటాయిస్తుంది.** సమయానికి రైతులకు అందించాలి. ఈ విత్తనాలు ఇతర రకాల కంటే ఏ విధంగా మేలిరకమో గ్రూపు మీటింగ్‌లలో వివరించాలి. రైతుల సందేహాలను తీర్చి, వారు విత్తనాలు కొనుగోలు చేసి, విత్తుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. మన సంస్థ నియమాలకు లోబడి ZBNF పద్ధతులను పాటించే శ్రద్ధా ఆసక్తి వున్న గ్రూపు సభ్యులను గ్రూపు సమావేశంలోనే లీడర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, తీర్మానాలు చేయాలి. అలాగే GSMSలో SMG సమావేశ తీర్మాణాలు చర్చించి, GSMSలో కూడా తీర్మాణాలు చేసేలా STOలు ఫెసిలిటేట్ చేయాలి. ZBNF పద్ధతులైన జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం మరియు కషాయాలను సామూహికంగా తయారు చేసుకునేటట్లు యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. దీని వల్ల ఖర్చు తగ్గుతాయి. ఈ ఫీల్డ్‌లను (డెమో ప్లాట్స్‌ను) STOలు క్రమం తప్పకుండా సందర్శించి ఎప్పటికప్పుడు రైతులకు సలహా, సూచనలు చేయాలి. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కావాల్సిన సపోర్టును యం.టి.యల్ ద్వారా పొందాలి. ప్రతి డెమోప్లాట్స్‌కు రైతు డైరీలు నాణ్యతగా నిర్వహించాలి. నిర్దేశించిన డేటాను ఎప్పటికప్పుడు డైరీలలో సక్రమంగా నమోదు చేసి, రీసెర్చ్ టీం అందజేయవలెను. దీనికి ఎస్.టి.వో. బాధ్యత వహిస్తారు. డెమోప్లాట్స్ డైరీలు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో సరిచూసు కోవాల్సిన బాధ్యత MTL వుంటుంది.

**ప్రణాళిక: గ్రామానికి 10 డెమోప్లాట్స్ చేయించాలి. కొర్ర - కంది = 5, జొన్న - కంది = 3, సజ్జ - కంది = 2 మే నెల 15వ తేదీకి రైతుకు విత్తనం అందుబాటులో వుండే విధంగా STOలు చూడాలి. ప్రతి డెమోప్లాట్‌కు రైతు డైరీలు నిర్వహించాలి. కావున మే నెలలో విత్తన పంపిణీ సమయానికి STOలకు రైతు డైరీలు కూడా అందుబాటులో వుండేలా MTL ఫెసిలిటేట్ చేయాలి. ఏప్రిల్ నెల చివరికంతా డెమోప్లాట్స్ చేయబోయే వారిని గ్రూపు లీడర్ల ఆధ్వర్యంలో SMG సమావేశాలలోనే ఎంపిక చేసిన తీర్మాణాలు, అలాగే GSMSలో కూడా తీర్మాణాలు చేసిన తీర్మాణాలను STOల ద్వారా MTLలు తీసుకొని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారికి అందజేయవలెను. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అన్ని మండలాలకు సరైన సమయానికి విత్తనం, రైతుడైరీలు అందించడానికి బాధ్యత వహిస్తారు.**

ప్రకృతి వ్యవసాయ విధానము మరియు వర్షాధార పంట నమూనా గల ఒక పుస్తక రూపంలో సిబ్బందికి ఇవ్వడం జరిగింది. మే నెలలో జరిగే గ్రామ స్థాయి అవగాహన సదస్సులో రైతులకు పుస్తకాన్ని చదివి వినిపించాలి.

మే నెల చివరకు విత్తనం, రైతు డైరీలు అన్ని మండలాల MTL అందుబాటులోనికి తేవాలి. మే నెల చివరికంతా అన్ని మండలాల నుండి డెమోప్లాట్స్ చేయబోయే వారి జాబితాను MTL ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ.రుద్రయ్య గారికి పంపవలెను. మేలి రకం విత్తనాల వినియోగం ZBNF పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడిని సాధించిన రైతుల డెమోప్లాట్స్‌లలో ఫీల్డ్ డేస్ నిర్వహించి, మరింత మంది రైతులను ప్రభావితం చేసేలా STO / MTL ఫెసిలిటేట్ చేయాలి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారు పర్యవేక్షించాలి.

### 1.2.2. కార్యక్రమముః ప్రి మాన్సూన్ డ్రై సోయింగ్ (PRE MONSOON DRY SOWING)

**ఉద్దేశ్యము:** మారుతున్న వాతావరణ (వర్షం, ఉష్ణోగ్రత) పరిస్థితులకు అనుకూలమైన మేలిరకం విత్తన రకాలు, మారుతున్న వాతావరణానికి తగినట్లు పంట యొక్క ప్రతి దశలోనూ అవసరమయ్యే పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరంగాను, పర్యావరణ హితంగానూ, లాభాదాయకంగా చేయడం.

**విధానంః** మే నెలలో జరిగే SMG, GSMS, MSMS సమావేశాలు Pre monsoon dry sowing విధానముపైన చర్చ చేసి, దాని ఆవశ్యకతను తెలియపరచాలి. ప్రతి క్లస్టరులోను ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ఒక రైతును ఎంపిక చేయాలి. యం.టి.యల్, యస్.టి.ఓ, జి.యస్.యం.యస్ బాధ్యత తీసుకొని అమలయ్యే విధముగా ఫెసిలిటేట్ చేయాలి. నిర్దేశించిన డేటాను ఎప్పటికప్పుడు డైరీలలో సక్రమంగా నమోదు చేసి, రీసెర్చ్ టీమ్‌కు అందజేయవలెను. దీనికి ఎస్.టి.వో. బాధ్యత వహిస్తారు. Dry Sowing డైరీలు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో సరిచూసుకోవాల్సిన బాధ్యత MTLపై వుంటుంది.

**ప్రణాళికః ఖరీఫ్‌లో ప్రతి క్లస్టరు నుండి కనీసం 0.5 ఎకరా (అర ఎకరా)లో వున్న ప్లాటును ఎంపిక చేయాలి. ఎంపిక చేసిన రైతు మే నెలలోనే కరపత్రంలో పొందపరిచిన విధంగా ముందుస్తు ప్రణాళికగా 21 రకాల విత్తనాలను సాగుకు సిద్ధం చేసుకొనేలా, మల్చింగ్‌కు కావలసిన మెటీరియల్‌ను ఏర్పాటు చేసుకొనేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. దీనిని యం.టి.యల్ నిర్ధారించాలి. ఈ కార్యక్రమానికి మన సంస్థ నుండి గరిష్టం రూ. 2,000/- వరకు కేటాయిస్తుంది.**

**GSMS లీడర్లతోపాటు STO ఎప్పటికప్పుడు క్షేత్రాన్ని సందర్శించి రైతుకు సలహాలు, సూచనలు ఇవ్వాలి. ప్రభుత్వ అధికారులు, పరిశోధనా అధికారులు కూడా క్షేత్రాన్ని సందర్శించే విధముగా ఫెసిలిటేట్ చేయాలి. STOకు కావలసిన సహాయ సహకారాలను MTL అందించి ఫలితాలను సాధించేలా ఫెసిలిటేట్ చేయాలి.**

### 1.2.3. కార్యక్రమముః ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా నీటి పారుదల పంటలలో పెట్టుబడులను తగ్గించుట.

**ఉద్దేశ్యము:** రైతులు ప్రస్తుతం పాటించే వ్యవసాయ విధానాల వలన పెట్టుబడులు ఎక్కువగా ఉండే నీటిపారుదల పొలాలలో (ఇరిగేసన్ ప్లాట్లలో) వాతావరణానికి అనుకూలమైన తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరంగాను, పర్యావరణ హితంగాను, లాభదాయకంగా చేయాలి.

**విధానము:** ఖరీఫ్ మరియు రబీ కాలములో వేరుశెనగ, కూరగాయలపై అలాగే మామిడిలో ఖర్చు తగ్గించే పద్దతులపై చేయాలి. ఈ డెమోప్లాట్లకు శ్రద్ధాఆసక్తి వున్న గ్రూపు సభ్యులను గ్రూపు సమావేశములోనే లీడర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, తీర్మానాలు చేయాలి. అలాగే GSMS లో SMG సమావేశ తీర్మాణాలు చర్చించి, GSMSలో కూడా తీర్మాణాలు చేసేలా STOలు ఫెసిలిటేట్ చేయాలి.ఈ ఫీల్డ్‌లను (డెమో ప్లాట్స్‌ను) STOలు క్రమం తప్పకుండా సందర్శించి ఎప్పటికప్పుడు రైతులకు సలహా, సూచనలు చేయాలి. రైతులకు అవసరమైన సహాయ సహాకారాలు అందించడానికి కావాల్సిన సపోర్టును యం.టి.యల్ ద్వారా పొందాలి. ప్రతి డెమోప్లాట్స్‌కు రైతు డైరీలు నాణ్యతగా నిర్వహించాలి. నిర్దేశించిన డేటాను ఎప్పటికప్పుడు డైరీలలో సక్రమంగా నమోదు చేసి, రీసెర్చ్ టీం అందజేయవలెను. దీనికి ఎస్.టి.వో. బాధ్యత వహిస్తారు. డెమోప్లాట్స్ డైరీలు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో సరిచూసు కోవాల్సిన బాధ్యత *MTL* వుంటుంది.

ఈ డెమోలో పంటకు రోగాలు, చీడపీడలు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు లేదా చీడపీడలు వచ్చిన తర్వాత ఖచ్చితంగా నిర్ధారించుకొని నివారణకు కావలసిన సహజ కషాయాలు, భారతప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ సెంటర ఫర్ ఆర్గానిక్ ఫార్మింగ్ (N.C.O.F) వారు అభివృద్ధి చేసి వేస్టు డీకంపోజర్ (W.D.C) వాడకం. అలాగే విత్తన సంరక్షణ చేసుకోవడం వంటి వివిధ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పెట్టుబడులను తగ్గించుకునేలా చేయడం. దీనికి కావాలసిన శిక్షణలు కోఆర్డినేటర్ ఏ.రుద్రయ్య గారు బాధ్యత వహిస్తారు.

శ్రద్ధా, ఆసక్తి వున్న రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ఒక ఎకరం ప్లాటును డెమో చేసేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. ప్రతి డెమోప్లాట్‌లలో మేర పంటలు, అంతర పంటలు, ఎర పంటలు తప్పనిసరిగా వేసుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. బీజారక్ష, జీవామృతం తప్పనిసరిగా వాడే విధంగా చూడాలి.

**ప్రణాళిక: గ్రామస్థాయిలో 5 డెమోలు చేయాల్సి వుంటుంది. దీనికి STO బాధ్యత వహిస్తారు. ప్రతి డెమోకు రైతు డైరీలను నిర్వహించాలి. నిర్దేశించిన డేటాను ఎప్పటికప్పుడు డైరీలలో సక్రమంగా నమోదు చేసి రీసెర్చ్ టీమ్‌కు అందజేయాలి. రీసెర్చ్ టీమ్‌కు అందజేసే ముందు STO డైరీలు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో సరిచూసుకోవాల్సిన బాధ్యత MTLపై వుంటుంది.**

**మన కార్యక్రమాల ప్రణాళికలో సూచించిన విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రతి డెమోలో తప్పక పాటించేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. కావలసిన సహాయ సహకారాలను యం.టి.యల్. అందించాలి.**

## 1.2.4. & 1.3.1 కార్యక్రమము: కొత్త గడ్డి రకాల సాగు మరియు గడ్డి నిల్వ పద్ధతులు:

**ఉద్దేశ్యము:** సంవత్సరమంతా పశువుల మేతకు కొరత లేకుండా వివిధ గడ్డి రకాల విత్తనాలను బీడు భూముల్లో పాటు, వారి సొంత భూముల్లో కొంత స్థలంలో గడ్డి పెంపకం ద్వారా బలవర్ధకమైన పశుమేతను రైతులు చేసుకోవాలి. వేసవి కాలంలో మేత కొరతను అధిగమించడానికై సైలేజ్ గడ్డి లాంటి మేత నిల్వ పద్ధతులను కూడా రైతులు నేర్చుకోవాలి.

**విధానము:** పశుమేత కొరకు కొత్త రకాల గడ్డి విత్తనాలను ప్రతి గ్రామంలోనూ వేయించి, దాని వల్ల వచ్చిన ప్రయోజనాలను SMG, GSMS సమావేశాలలో అందరికీ అర్థమయ్యేలా వివరించాలి, సందేహాలను నివృతి చేయాలి. గడ్డి నిల్వలో కొత్త విధానాలైన ఎండుగడ్డి నిల్వ, పాతర గడ్డి, (సైలేజ్)లను గ్రామాలలో ప్రదర్శించి, ఆ విషయాలను సమావేశాలలో చర్చించాలి. రైతులతో చర్చించి ఖాళీ భూములలో స్టైలో, హమాటా, పిల్లిపెసర, సూపర్‌నేపియర్ గడ్డిని పెంచాలి. పొట్టకు వచ్చిన సమయంలో కోసి ఎండు గడ్డిగా కాని, పాతర గడ్డిగా కాని నిల్వ చేసుకోవాలి. వంకలు, గట్లు వెంబడి స్టైలో వేయించాలి. ఈ డెమోప్లాట్లకు శ్రద్ధా ఆసక్తి వున్న గ్రూపు సభ్యులను గ్రూపు సమావేశంలోనే లీడర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, తీర్మానాలు చేయాలి. అలాగే GSMS లో SMG సమావేశ తీర్మాణాలు చర్చించి, GSMSలో కూడా తీర్మాణాలు చేసేలా STOలు ఫెసిలిటేట్ చేయాలి.ఈ ఫీల్డ్‌లను (డెమో ప్లాట్స్‌ను) STOలు క్రమం తప్పకుండా సందర్శించి ఎప్పటికప్పుడు రైతులకు సలహా, సూచనలు చేయాలి. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కావాల్సిన సపోర్టును యం.టి.యల్ ద్వారా పొందాలి.

**ప్రణాళిక:** **గ్రామానికి 5 మంది రైతులు 5 ఎకరాలలో చేసే విధంగా STO ఫెసిలిటేట్ చేయాలి. చిన్న జీవాలు, పశువులు వున్న రైతుల్ని ప్రాధాన్యత ఇవ్వాలి. మే నెల చివరలో సంస్థ సూచించే మేలిరకం గడ్డి విత్తనాలను రైతులు చల్లుకునేలా ఫెసిలిటేట్ చేయాలి.**

**కాలవలకు హంద్రీనీవా నీరు వదిలిన సమయంలో అక్టోబర్ నెల చివరలో పశుమేత కోసం సూపర్‌నేపియర్ గడ్డి పెంచుకునే విధంగా STO ఫెసిలిటేట్ చేయాలి. MTL పర్యవేక్షించాలి. సూపర్ నేపియర్ గడ్డి పెంపకానికి కావాల్సిన సహకారాన్ని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అందిస్తారు.**

**అన్ని మండలాల నుండి డెమోప్లాట్స్ చేయబోయే వారి జాబితాను MTL ఏప్రిల్ చివరకు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌కు పంపవలెను. మే నెల చివరలో రైతులు గడ్డి విత్తనాలు చల్లుకునేలా STO ఫెసిలిటేట్ చేయాలి.**

గడ్డి డెమో ప్లాట్స్‌లలో ఫీల్డ్ డేస్ నిర్వహించి, మరింత మంది రైతులను ప్రభావితం చేసేలా STO/MTL ఫెసిలిటేట్ చేయాలి.

**1.2.5 కార్యక్రమము: పెరటితోటలు / కూరగాయల పెంపకం**

**ఉద్దేశ్యము:** గ్రామాలలో పెరటి స్థలాలలో వివిధ కూరగాయలను పెంచడం ద్వారా కుటుంబాలకు తాజా కూరగాయలు అందుబాటులో ఉండాలి.

**విధానము:** రైతులకు అనకూలమైన కూరగాయ విత్తనాలను గుర్తించి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి GSMS సభ్యులకు నామమాత్రపు ధరకు అందించాలి. రైతులు వారి పెరటిలోనే కూరగాయలను పండించి స్వచ్ఛమైన కూరగాయలను తీసుకొని తద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుకొనేలా చేయడం. శ్రద్ధా ఆసక్తి వున్న గ్రూపు సభ్యులను గ్రూపు సమావేశంలోనే లీడర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, తీర్మానాలు చేయాలి. అలాగే GSMSలో SMG సమావేశ తీర్మాణాలు చర్చించి, GSMSలో కూడా తీర్మాణాలు చేసేలా STOలు ఫెసిలిటేట్ చేయాలి.

**ప్రణాళికః** గ్రామానికి 20 కుటుంబాలకు పంపిణీ చేయాలి. దీనికి జి.యస్.యం..యస్ మరియు ఎస్.టి.వో. బాధ్యత వహిస్తారు.

**ఉద్యానశాఖ సహాయముతో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విత్తనాలను సమకూర్చి అన్ని మండలాలకు అందజేయాలి. ఈ కార్యక్రమాన్ని జులై మరియు ఆగష్టు నెలలో అమలు చేయాలి.**

**1.3. సుస్థిర వ్యవసాయ మరియు కరువు నివారణ పద్ధతులు:**

**1.3.2.కార్యక్రమముః ప్రత్యామ్నాయ పంటలు.**

**ఉద్దేశ్యముః** సమయానికి వర్షాలు పడనపుడు ప్రధాన పంటలో నష్టం నుండి బయటపడడానికి ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి రైతులను సన్నద్ధం చేయాలి. రైతులు తమ పొలాలను బీడు పెట్టి వదలి వేయకుండా తక్కువ శ్రమ, తక్కువ ఖర్చుతో మేతకు పనికి వచ్చే పంటలను వేసుకొనడం వల్ల భూసారం పెంచుకొని, పశువుల మేతను పొంది, మేత ద్వారా కూడా రైతులు పశుపోషణలో ఆదాయం పొందేవిధంగా చేయాలి.

**విధానముః** ప్రత్యామ్నాయ పంటలైన ఉలవ, జొన్న, కొర్ర, పెసలు, అలసంద, అండకొర్ర పంటలు మన గ్రూపు సభ్యులతో వేయించాలి. ఈ పంటలకు కావలసిన విత్తనాలను ప్రభుత్వ విత్తన పంపిణీ కార్యక్రమం ద్వారా పొందేవిధంగా STO ఫెసిలిటేట్ చేయాలి. పంటల యాజమాన్య పద్దతులను రైతులకు తెలియజేయాలి. శ్రద్ధ ఆసక్తి వున్న గ్రూపు సభ్యులను గ్రూపు సమావేశంలోనే లీడర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, తీర్మానాలు చేయాలి. అలాగే GSMSలో SMG సమావేశ తీర్మాణాలు చర్చించి, GSMSలో కూడా తీర్మాణాలు చేసేలా STOలు ఫెసిలిటేట్ చేయవలెను. ఈ ఫీల్డ్‌లను (డెమో

ప్లాట్స్‌ను) STOలు క్రమం తప్పకుండా సందర్శించి ఎప్పటికప్పుడు రైతులకు సలహా, సూచనలు చేయవలెను. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కావాల్సిన సపోర్టును యం.టి.యల్ ద్వారా పొందాలి.

**ప్రణాళిక: గ్రామస్థాయిలో 100 ఎకరాలు 50 మంది రైతులతో ఈ కార్యక్రమం చేయించవలెను. దీనికి ఎస్.టి.వో. బాధ్యత వహిస్తారు. క్రొత్త రకాల విత్తనాల ప్రభావముపై SMG, GSMSలలో చర్చ చేయాలి. ఆ సమావేశాలలో ఎంత మంది రైతులు డెమో నిర్వహించుకున్నారు. ఎంత మంది ఎంత ప్రయోజనం పొందినారనే చర్చ జరగాలి. సత్ఫలితాల ప్రభావంతో ఇతర రైతులు కూడా ప్రత్యామ్నాయ పంటలు వేసుకొనే విధంగా ఫీల్డ్ డేస్ నిర్వహించాలి.**

**జులై నెల చివర వరకు వర్షం రాని పక్షంలో సస్యమిత్ర గ్రూపు సభ్యులు ప్రత్యామ్నాయ పంటలను వేసుకొనేలా ప్రణాళిక చేసుకొనే విధంగా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి.**

### 1.3.3. కార్యక్రమం: నీళ్ళు పోసి విత్తడం

**ఉద్దేశ్యము:** మన లక్ష్య ప్రజలైన చిన్న, సన్న కారు మెట్ట రైతులు వర్షం రానప్పుడు అదునులో కంది విత్తుకోవడానికి సాళ్ళలో నీరు పోసి విత్తుకొనే పద్ధతిని పాటించి పంట పెట్టుకొని ప్రయోజనం పొందాలి.

**విధానం:** మన గ్రూపు సభ్యులు వర్షం రానప్పుడు నీరు పోసి విత్తుకొనే పద్ధతిని పాటించి పంట పెట్టుకొని ప్రయోజనం పొందేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. జూలై 15లోపు వర్షం రానప్పుడు మెట్ట రైతులు అదునులో విత్తుకొనడం వలన ప్రయోజనం పొందుతారు. ప్రతి SMG, GSMS సమావేశాల్లో నీరు పోసి విత్తడంపై రైతులకు అవగాహన కలిగించాలి. ఈ సమావేశాల్లోనే శ్రద్ధాసక్తి వున్న రైతులను యస్.యం.జి లీడర్ల ఆధ్వర్యంలో గ్రూపు సభ్యులు చర్చించి ఎంపిక చేసుకొనేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. సమావేశాలలో తీర్మాణాలు చేయాలి. సభ్యులు నీరు పోసి విత్తుకొనే ప్రదర్శనల ద్వారా కూడా మరి కొంత మంది రైతులు ప్రేరణ పొంది వారు విత్తుకునేలా చూడాలి.

**ప్రణాళిక: ప్రతి గ్రామంలోను GSMS లీడర్ల ఆధ్వర్యంలో కనీసం 2 ఎకరాలు ఈ కార్యక్రమానికి చేపట్టే విధంగా STO ఫెసిలిటేట్ చేయవలెను. ప్రతి వారం యస్.టి.ఓ క్షేత్ర సందర్శనలు చేసి ఎప్పటికప్పుడు డైరీలు వ్రాయవలెను. వాటిని రీసెర్చ్ టీమ్‌కు అందజేయవలెను. యస్.టి.ఓకు కావలసిన సహాయ సహకారాలు యం.టి.యల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌తో సమన్వయం చేసుకొని అందించవలెను.**

**జులై 15వ తేదీ లోపు వర్షం రాని పక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించేలా యస్.టి.ఓ చొరవ చూపాలి, బాధ్యత వహించాలి. దీనిని యం.టి.యల్ పర్యవేక్షించవలెను.**

### 1.3.4. కార్యక్రమం: ఫారంపాండ్ల లైనింగ్ / మరమ్మత్తు.

**ఉద్దేశ్యము:** సిమెంట్ పూత పూసిన ఫారంపాండ్లలో వర్షపు నీటిని నిల్వ చేసుకొని బెట్ట సమయాలలో ఆ నీటిని వినియోగించి వర్షాధార పంటలను రక్షించుకొని రైతు ప్రయోజనం పొందడం.

**విధానము:** మన సంస్థ ఇచ్చిన సహకారంతో సిమెంట్ లైనింగ్ చేసిన ఫారంపాండ్సులలో వున్న రిపేరీలను యస్.టి.ఓ గుర్తించి వాటిని లబ్ధిదారుడే మరమ్మత్తులు చేసుకొనేలా ఫెసిలిటేట్ చేయాలి. వర్షపు నీటిని ఫారంపాండ్ల ద్వారా ఒడిసి పట్టి ఆ నీటిని పంట బెట్ట సమయంలో తడులు ఇచ్చుకొనేలా రైతులకు అవగాహన కలిగించాలి. వర్షం వచ్చిన ప్రతిసారి యస్.టి.ఓ పని చేస్తున్న 5 గ్రామాలలోని ఫారంపాండ్ నీటి నిల్వను కొలిచి, నీటి సమాచార ఫార్మాట్‌ను నింపి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ. రుద్రయ్య గారికి పంపవలెను. ప్రతి 5 రోజులకు ఒకసారి సందర్శించాలి.

**ప్రణాళిక:** **ప్రతి గ్రామంలో మన సంస్థ సహకారంతో లబ్ధిదారుడు సిమెంట్ లైనింగ్ చేసుకున్న ఫారంపాండ్ రిపేరులు వారే చేసుకొనేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. పంట బెట్ట సమయంలో రైతు ఫారంపాండు ద్వారా ఇచ్చుకొనే రక్షకతడికి కావలసిన సామాగ్రి రైతే సమకూర్చుకునేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయవలెను. యస్.టి.ఓ కు కావలసిన సహాయ సహకారాలు యం.టి.యల్ అందించవలెను.**

**లబ్ధిదారుడే తన ఫారంపాండు మరమ్మత్తులు చేసుకొనేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయవలెను. వర్షం వచ్చిన ప్రతిసారి యస్.టి.ఓ పని చేస్తున్న 5 గ్రామాలలోని ఫారంపాండ్ నీటి నిల్వను కొలిచి, నీటి సమాచార ఫార్మాట్‌ను నింపి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారికి పంపవలెను.**

### 1.3.5. కార్యక్రమం: రక్షకతడులు - పరికరాలు

**ఉద్దేశ్యము:** పంట కీలక దశలలో బెట్ట వచ్చినపుడు రక్షకతడులను అందించి పంటను కాపాడి పైరు పెరుగుదలను, పంట దిగుబడులు పెరగడం వలన రైతు ఆర్థికంగా ప్రయోజనం పొందడం.

**విధానము:** వృక్షపంటలకు, ఇతర పంటలకు కరువు సమయంలో వివిధ పద్ధతుల ద్వారా రక్షకతడులు రైతులు ఇచ్చుకునేలా యస్.టి.ఓ ప్రతి యస్.యం.జి, జి.యస్.యం.యస్ సమావేశాలలో అవగాహన కలిగించాలి. కంది, ఆముదం, వేరుశెనగ, పూత, పిందె సమయాలలో 10 కన్నా ఎక్కువ రోజులు బెట్ట వచ్చినపుడు గ్రూపు లీడర్ల ఆధ్వర్యంలో రైతు భాగస్వామ్యంతో వివిధ నీటి వనరుల ద్వారా (ట్యాంకరు, ఫారంపాండ్స్, కుంటలు, చెరువులు) రక్షకతడులు ఇచ్చుకునేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి.

ప్రతి క్లస్టరులోని ఏదైనా ఒక గ్రామంలో బోరుబావిని అద్దెకు తీసుకునేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేయాలి. వీటి విధివిధానాలను గ్రామస్థాయిలో **GSMS** ఆధ్వర్యంలో యస్.టి.ఓ మరియు యం.టి.యల్ చర్చలు చేసి తీర్మాణము చేయాలి. గ్రూపులో వున్న ప్రతి రైతుకు 1 ఎకరా పంటను కాపాడే ప్రణాళిక చేయవలెను. ఎక్కువ మంది రైతులు ఈ విధానాన్ని పాటించే విధంగా ఫెసిలిటేట్

చేయాలి. ప్రభుత్వ అధికారులతో కలిసి రక్షకతడి కొరకు ఆయిల్ ఇంజెన్లు, రైన్‌గన్లు, స్ప్రింక్లర్ సెట్లు యస్.యం.జి సభ్యులు ఉపయోగించుకునేలా యస్.టి.ఓ ఫెసిలిటేట్ చేసేలా యం.టి.యల్ పర్యవేక్షించవలెను. రక్షకతడులు ఇచ్చిన ప్లాట్లలో కంట్రోల్, డెమోలకు మధ్య తేడాలను ఎప్పటికప్పుడు డైరీలు నిర్వహించాలి.

**ప్రణాళికః గ్రామస్థాయిలో 50 ఎకరాలకు రక్షకతడిని యివ్వాలి. ఈ ప్రణాళికలను యస్.యం.జి, జి.యస్.యం.యస్ సమావేశాలలో చర్చ చేసి, రైతులకు ఎంపిక చేయాలి. ఈ కార్యక్రమానికి జి.యస్.యం.యస్, యస్.టి.ఓ బాధ్యత తీసుకోవాలి. రక్షకతడి ఇచ్చిన ప్లాట్‌ను యస్.టి.ఓ మరియు యం.టి.యల్ క్షేత్ర సందర్శన చేసి ఎప్పటికప్పుడు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గారికి సమాచారం అందజేయవలెను. రక్షకతడులు ఇచ్చిన ప్లాట్లలో కంట్రోల్, డెమోలకు మధ్య తేడాలను ఎప్పటికప్పుడు డైరీలు నిర్వహించి రీసెర్చ్ విభాగానికి అందజేయవలెను. డైరీలను యస్.టి.ఓ నాణ్యతగా వ్రాసేలాగా యం.టి.యల్ బాధ్యత వహించవలెను.**

**1.3.6. కార్యక్రమం: వాతావరణ సూచనలు మరియు సలహాలుః**

**ఉద్దేశ్యముః** వాతావరణం మార్పులను ముందుగా తెలుసుకొనవచ్చు. ఈ **AP Weather App** ద్వారా వర్షం ఎప్పుడు పడుతుందో ముందుగా తెలుసుకొనవచ్చు. దానిని బట్టి విత్తనం ఎప్పుడు వేసుకోవచ్చు నిర్ణయం తీసుకొనవచ్చును.

**విధానముః** ఈ యాప్ ప్రస్తుతం డేటాను, రోజువారీ డేటాను, వారం డేటా చూపిస్తుంది. దీని ద్వారా తేమ శాతం, వర్షపాతం, గాలి వేగం, ఉష్ణోగ్రత మొదలగునవి తెలుసుకొనవచ్చును. ఒక ప్రదేశంలో నుంచి ఇంకోక ప్రదేశంలో జరిగిన వర్షం డేటా దీని ద్వారా తెలుసుకొనవచ్చును. రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వవచ్చును. ముఖ్యంగా ఇది రైతులకు ఎక్కువగా ఉపయోగ పడుతుంది. రైతులు పంట వేసే ముందే సరైనా నిర్ణయం తీసుకొనవచ్చును.

**1.3.7. కార్యక్రమం: రిసెర్చ్ ఫారం ఈ కార్యక్రమాన్ని సెంట్రల్ రిసెర్చ్ టీం వారు అమలు చేస్తారుః**

**ఉద్దేశ్యముః** ఈ రిసెర్చ్ ఫారం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం ఏదైనా కార్యక్రమము చేయాలంటే ముందుగానే రీసెర్చ్ ఫాంలో ప్రయోగం చేయాలి. దాని ద్వారా పైస్థాయి అధుకారుల సరైనా సలహాలు, సూచనలు తీసుకొని క్షేత స్థాయిలో అమలు పరుస్తారు.

**1.4. కార్యక్రమం: జీవనోపాధి భద్రతయొక్క బలోపేతంః**

**1.4.1. కార్యక్రమం: విభిన్న జీవనోపాధులుః**

## 1.4.A కార్యక్రమం: ఉద్యోగ నైపుణ్యతా ప్రమాణాల కోసం గ్రామాలలో చదువుకున్న నిరుద్యోగులకు శిక్షణలు ఇవ్వడంః

క్యాంపైన్ పద్ధతిలో గ్రామాలలో పి.ఆర్.ఏ చేయవలసిన అవసరం వుంది. ప్రస్తుతం ఇస్తున్న శిక్షణలు కాకుండా వ్యవసాయానికి అనుబంధ అవసరాలను గుర్తించడం. గ్రామాలలో ప్రజలకు అవసరమయ్యే ఇతర సర్వీసులు. ఉదాః అగ్రికల్చర్ మెషీనరీ రిపేరీలు, పంపుసెట్టు, బోర్‌వెల్ మోటార్లు సర్వీసింగ్, మోటార్ వైండింగ్, కొత్త డ్రిప్ సెట్ అమర్చుట, పాత డ్రిప్ లేటర్ల క్లీనింగ్, వెంచురి అమర్చుట, స్ప్రేయర్‌ల రిపేరీ, ట్రాక్టర్ సంబంధిత రిపేరీలు, కూలర్లు, ఏ.సిల రిపేరీ / సర్వీసింగ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల రిపేరీ, ఎలక్ట్రికల్ పనులు, ప్లంబింగ్, వ్యవసాయ పనిముట్ల వెల్డింగ్ / తయారీ - తదితర అంశాలపై శిక్షణ అవసరాలను గుర్తించవలసి వున్నది.

### 1.4. A.1 కార్యక్రమం: యల్.యం.వి డ్రైవింగ్ శిక్షణలుః

**ఉద్దేశ్యముః** గ్రామీణ యువతీ యువకులకు డ్రైవింగ్ (యల్.యం.వి)లో శిక్షణలను ఇవ్వటం ద్వారా వారి కుటుంబాలకు అదనపు ఆదాయము కలిగి వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయి.

**విధానముః** ఒక్కో క్లస్టరు నుండి యల్.యం.వి కొరకు ఏడుగురు యస్.యం.జిలు మరియు జి.యస్.యం.యస్‌ల ద్వారా గుర్తించి, వారు శజక్షణ పూర్తి చేసుకొనేలా యస్.టి.ఓలు ఫెసిలిటేట్ చేయాలి.

**ప్రణాళికః క్లస్టరు స్థాయిలో యల్.యం.వి డ్రైవింగుకి ఐదుగురుని ఎంపిక చేయాలి. దీనికి గాను యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు. ఈ శిక్షణకై గుర్తించిన యువత శిక్షణకు వస్తున్నారో లేదో సరిచేసుకొనే బాధ్యత యం.టి.యల్‌పై వుంటుంది. సంవత్సరానికి 4 బ్యాచులు పూర్తి చేయాలి. ప్రతి బ్యాచ్‌కు 30 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతారు. ప్రతి క్లస్టరు నుండి 7 మంది నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి పంపించాలి. ప్రతి యస్.యం.జి మరియు జి.యస్.యం.యస్ సమావేశాల నందు డ్రైవింగ్‌కు సంబంధించి అజెండా పాయింట్ పెట్టుకోవాలి. ఈ శిక్షణకు సంబంధించిన విధానాలు కరపత్రముల నందు పొందు పరచి మీకు అందజేయడమైనది.**

### 1.4. A.2 కార్యక్రమం: హెచ్.యం.వి డ్రైవింగ్ శిక్షణలుః

**ఉద్దేశ్యముః** గ్రామీణ యువతీ యువకులకు డ్రైవింగ్ హెచ్.యం.వి.లో శిక్షణలను ఇవ్వటం ద్వారా కుటుంబాలకు అదనపు ఆదాయము కలిగి వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయి.

**విధానముః** ఒక్కో క్లస్టరు నుండి హెచ్.యం.వి కొరకు ఒకరిని యస్.యం.జిలు మరియు జి.యస్.యం.యస్‌ల ద్వారా గుర్తించి, వారు శిక్షణ పూర్తి చేసుకొనేలా యస్.టి.ఓలు ఫెసిలిటేట్

చేయాలి. ఈ శిక్షణకై గుర్తించిన యువత శిక్షణకు వస్తున్నారో లేదో సరిచూసుకునే బాధ్యత యం.టి.యల్‌పై వుంటుంది.

**ప్రణాళిక: క్లస్టరు స్థాయిలో అలాగే హెచ్.యం.వి డ్రైవింగ్‌కు ఇద్దరిని తీసుకురావాలి. దీనికి గాను యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు. 5 బ్యాచులు పూర్తి చేయాలి. ప్రతి బ్యాచ్‌కు 15 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతారు. మొత్తం 75 మందికి శిక్షణ పొందుతారు. హెచ్.యం.వికు శిక్షణ పొందగోరు అభ్యర్థులు యల్.యం.వి లైసెన్స్ పొంది వుండాలి. ప్రతి క్లస్టరు నుండి ఇద్దరిని నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి పంపించాలి. ప్రతి యస్.యం.జి మరియు జి.యస్.యం.యస్ సమావేశాల నందు డ్రైవింగ్‌కు సంబంధించి అజెండా పాయింట్ పెట్టుకోవాలి. ఈ శిక్షణకు సంబంధించిన విధానాలు కరపత్రముల నందు పొందు పరచి మీకు అందజేయడమైనది.**

**1.4. A.3 కార్యక్రమం: టూ వీలర్ మెకానిజం:**

**ఉద్దేశ్యము:** గ్రామీణ యువతీ యువకులు వివిధ రకాల జీవనోపాధులపై శిక్షణలు తీసుకొని, ఉపాధి / ఉద్యోగాలను పొంది ఆదాయం పెంచుకొని వారి కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకుంటారు.

**విధానము:** ఏ. ఎఫ్.ఎకాలజీ సంస్థ నిర్వహించే శిక్షణలైన టూవీలర్ మెకానిజమ్ కోసం నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించాలి. దీనికి యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు. 4 బ్యాచులు నిర్వహిస్తారు. 4 x 20 x 2 = 120 మంది శిక్షణ పొందుతారు.

**ప్రణాళిక: క్లస్టరు స్థాయిలో టూవీలర్ మెకానిజమ్‌కి నలుగురని ఎంపిక చేయాలి. దీనికి గాను యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు. ఈ శిక్షణకై గుర్తించిన యువత శిక్షణకు వస్తున్నారో లేదో సరిచేసుకొనే బాధ్యత యం.టి.యల్‌పై వుంటుంది. సంవత్సరానికి 4 బ్యాచులు పూర్తి చేయాలి. ప్రతి బ్యాచ్‌కు 20 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతారు. ప్రతి క్లస్టరు నుండి 4 మంది నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి పంపించాలి. ప్రతి యస్.యం.జి మరియు జి.యస్.యం.యస్ సమావేశాల నందు టూవీలర్ మెకానిజమ్‌కు సంబంధించి అజెండా పాయింట్ పెట్టుకోవాలి. ఈ శిక్షణకు సంబంధించిన విధానాలు కరపత్రముల నందు పొందుపరచి మీకు అందజేయడమైనది.**

**1.4.A.4 కార్యక్రమం: సెల్ ఫోన్ మెకానిజం:**

**ఉద్ధేశ్యము:** గ్రామీణ యువతీ యువకులు వివిధ రకాల జీవనోపాధులపై శిక్షణ తీసుకొని ఉపాధి / ఉద్యోగాలను పొంది ఆదాయం పెంచుకొని వారి కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకుంటారు.

**విధానము:** ఏ. ఎఫ్. ఎకాలజీ సంస్థ నిర్వహించే శిక్షణలైన సెల్‌ఫోన్ మెకానిజం కోసం నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించాలి. దీనికి యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు.

ప్రణాళిక: క్లస్టరు స్థాయిలో సెల్‌ఫోన్ మెకానిజమ్‌కి ఆరుమందిని ఎంపిక చేయాలి. దీనికి గాను యస్.టి.ఓ బాధ్యత వహిస్తారు. ఈ శిక్షణకై గుర్తించిన యువత శిక్షణకు వస్తున్నారో లేదో సరిచేసుకొనే బాధ్యత యం.టి.యల్‌పై వుంటుంది. సంవత్సరానికి 4 బ్యాచులు పూర్తి చేయాలి. ప్రతి బ్యాచ్‌కు 20 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతారు. ప్రతి క్లస్టరు నుండి 6 మంది నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి పంపించాలి. ప్రతి యస్.యం.జి మరియు జి.యస్.యం.యస్ సమావేశాల నంద సెల్‌ఫోన్ మెకానిజమ్‌కు సంబంధించి అజెండా పాయింట్ పెట్టుకోవాలి. ఈ శిక్షణకు సంబంధించిన విధానాలు కరపత్రముల నందు పొందు పరచి మీకు అందజేయడమైనది. ఈ కార్యక్రమం కళ్యాణదుర్గం మాత్రమే నిర్వహించబడుతుంది.

సంఘాల పాత్ర: యస్.యం.జిలు మరియు జి.యస్.యం.యస్ లతో చర్చించి అభ్యర్థులను గుర్తించవలయును.

**1.4. B కార్యక్రమం: పరిశ్రమల ద్వారా జీవనోపాధులను బలోపేతం చేయడం:**

**1.4. B.1 కార్యక్రమం: గార్మెంట్ మేకింగ్:**

**ఉద్దేశ్యము:** పురుషుల వస్త్రాలు, మహిళల వస్త్రాలు అధునాతన డిజైన్లు తయారీ చేయుటలో (పీస్ వర్క్ మరియు గ్రూప్ వర్క చేసేలా) అడ్వాన్సు శిక్షణ మహిళలకు ఇప్పించి వారందరికి గార్మెంటు ఇండస్ట్రీతో లింకేజు చేసి 200 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుకొని వారి కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకుంటారు.

**విధానము:**

- ఎ.ఎఫ్. ఎకాలజీ సంస్థ వారిచే గార్మెంట్ శిక్షణ తీసుకున్న మహిళలు, సస్యమిత్ర గ్రూపులో వున్న మహిళలు, మ్యాక్స్ సభ్యులు మరియు గ్రామంలో మన సంఘాలలో లేని వారు గార్మెంట్‌పై ఆశక్తి గల మహిళలు ఎవరైన చేరవచ్చు.
- 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు వున్న మహిళలు మరియు కనీసం 5వ తరగతి వరకు చదువుకొని వున్నవారిని, ప్రతి రోజు 8 గంటల పాటు కష్టపడి పనిచేయుటకు ఇష్టం వున్నవారిని గుర్తించాలి.
- గార్మెంటు ఇండస్ట్రీలో చేరే మహిళ ఎంట్రిఫీజు 500/- రూలు కట్టాలి / చెల్లించాలి. ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు.
- గార్మెంటు ఇండస్ట్రీలో పనిచేయుటకు ఆశక్తి వున్న మహిళ తన సొంత పవర్ మిషన్ సమకూర్చుకోవాలి. సమకూర్చుకోలేని పరిస్థితులలో గార్మెంటు ఇండస్ట్రీలో వున్న మిషన్లను

వినియోగించుకోవచ్చు. వినియోగించుకున్న పవర్ మిషన్లకి వినియోగ ఫీజు నెలకు 350/- రూ.లు చెల్లించవలసి వుంటుంది.

- గార్మెంటు ఇండస్ట్రీలు ప్రస్తుతం కళ్యాణదుర్గం, వెంకటాద్రిపల్లి , గంగవరం గ్రామాలలో ఏర్పాటు చేయబడుతున్నాయి. ఆ గ్రామాలలో చేరే సభ్యులు కనీసం 10 కి.మీ.టర్లకు దూరంలో వున్న గ్రామాలను మాత్రమే ఎంపిక చేసి మహిళలను సెలక్టు చేయాలి. అంతకన్న దూర ప్రాంతాల వారికి అనువైనది కాదు.

**ప్రణాళిక: మహిళలకు అవసరమైన చోట శిక్షణ ఇప్పించి, ఉపాధి కల్పించేలా ఎస్.టి.ఓ. సహకారంతో జె.ఎల్.జి. కోఆర్డినేటర్లు చూస్తారు. ఎం.టి.ఎల్. పర్యవేక్షణ చేస్తారుః**

**సంఘాల పాత్ర: సభ్యుల ఎంపికలో, గ్రూపు వర్క్ చేయుటలో ఎస్.ఎమ్.జి. మరియు జి.ఎస్.ఎం.ఎస్. బాధ్యత వహిస్తారుః**

**1.4. B.2 కార్యక్రమం: ఒంటరి మహిళలు / పేద మహిళలకు చిన్న వ్యాపారాల ఏర్పాటుకు సహకారంః**

**ఉద్దేశ్యము:** మన సస్యమిత్ర సంఘాలలో వున్న ఒంటరి మహిళాలు / ఎస్.సి. ఎస్.టి. పేద మహిళలు / చిన్న, సన్న కారు రైతులు కరువులో కూడా కొంత ఆదాయం పొంది వలసలకు పోకుండా మరియు వారి కుటుంబాలలో వున్న యువతకు కొంత వ్యాపార మెలకువలు నేర్పించి వారికి జీవనోపాధి పొందేలా చేసుకుంటూ చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించుకుని, చేస్తున్న వ్యాపారాల స్థాయిని పెంచుకుని వారి కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకుంటారు.

**విధానము:** మండలంలోని గ్రామాలలో ఎలాంటి వ్యాపారాలు వున్నాయి అని సర్వే చేయాలి.

- రైతులు/కూలీలు ఎంచుకునే వ్యాపారానికి సులువైన మార్కెట్ సౌకర్యం వుందా, లేకపోతే ఎలాంటి ప్రత్యేక దృష్టి పెట్టి వ్యాపారాన్ని ముందుకు ఎలా తీసుకువెళుతున్నారు అని చర్చ చేయాలి. వాటిపై దృష్టి పెట్టాలి.
- సంస్థ ఇచ్చే ప్రోత్సాహం ముందుగా కూలీ గ్రూపుకు ప్రాధాన్యత ఇవ్వాలి. రెండవ ప్రాధాన్యత ఎస్.సి. మెట్ట గ్రూపుకు ఇవ్వాలి. మూడవ ప్రాధాన్యత బి.సి. మెట్ట గ్రూపుకు కల్పించాలి.
- పై మూడు ప్రాధాన్యతలో 40% ఎస్.సి./ఎస్.టి. వారికి, 10% మహిళా యాజమాన్య కుటుంబాల వారికి, 40% బి.సి./ఓ.సి. కుటుంబాల వారికి మరియు 10% భూమిలేని మరియు వికలాంగులు కల కుటుంబాలవారికి ప్రాధాన్యత ఇవ్వాలి.

- వ్యాపార చేయుటకు ఎవరైతే శ్రద్ధ ఆసక్తి కలిగేముందు వస్తారో వారిని ఎస్.ఎం.జి. గ్రూపులలో తీర్మానాలు చేసేకి ముందుగానే ఎం.టి.ఎల్. వారు వెళ్ళి మన ఉద్దేశ్యాలకు ఎవరైతే అనుకూలంగా వుంటారో వారిని గుర్తించి, అంచనా వేసిన తరువాత సంఘ తీర్మానాలు చేసి నిర్ణయాలు తీసుకోవాలి. లోన్ తీసుకోవడానికి మరియు చెల్లించుటకు నియమ నిబంధనలు, బాధ్యతలు ఎవరు తీసుకుంటారో పూర్తిగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.

**ప్రణాళిక:** సభ్యుల ఎంపిక అవసరమైన పేదవారిని గుర్తించి చేయాలి. దీనికి ఎస్.టి.ఓ., ఎం.టి.ఎల్. బాధ్యత వహించాలి. జె.ఎల్.జి. కోఆర్డినేటర్లు పర్యవేక్షణ చేస్తారు:

**1.4. B.3 కార్యక్రమం: ఇతర శిక్షణా సంస్థలతో అనుసంధానం (APBIRED, RUDSETI, NUDGE, DRDA, RAXA, Tractor Nagar etc.)**

**1.4. B.4 కార్యక్రమం: ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థలతో అనుసందానం (NUDGE)**

**అదనపు ఆదాయం, పోషక భద్రతలో భాగంగా పెరటికోళ్ళ పెంపకం కార్యక్రమాలు- మాక్స్‌ల ద్వారా అమలు:**

**1.5.1. కార్యక్రమము: పెరటి కోళ్ళు:**

**ఉద్దేశ్యము:** రైతులకు అదనపు ఆదాయము మరియు పోషక భద్రత కోసం పెరటిలో కోళ్ళ పెంపకము కార్యక్రమం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందేలా చేయాలి.

**విధానము:** వ్యవసాయ కూలీలకు ఈ కార్యక్రమం ఎక్కువ లబ్ది చేకూర్చుతోంది. శ్రద్ధాఆసక్తి వున్న గ్రూపు సభ్యులను గ్రూపు సమావేశంలోనే లీడర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, తీర్మానాలు చేయాలి. అలాగే GSMSలో SMG సమావేశ తీర్మాణాలు చర్చించి, GSMSలో కూడా తీర్మాణాలు చేసే విధంగా STO లు ఫెసిలిటేట్ చేయాలి. లబ్ధిపొందిన గ్రూపు సభ్యులు కోడి పిల్ల మరణాలను తగ్గించడానికై తగిన టీకా (వాక్సిన్) మందులను తర్ఫీదు పొందిన సభ్యుల ద్వారా వేయించుకునే విధంగాఫెసిలిటేట్ చేయాలి. కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా STO ఈ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించాలి. కోళ్ళకు సోకే వ్యాధులు, రోగ లక్షణాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం ద్వారా రైతులకు అదనపు లాభం పొందుతారు. కోడిపిల్లల మరణాలను తగ్గించి రైతులకు మరింత లాభాలు చేకూర్చే విధంగా STO ఫెసిలిటేట్ చేయాలి. APDMP పనిచేస్తున్న గ్రామాలలో కోళ్ళ పెంపకానికి సంబంధించి ఆ ప్రాజెక్ట్ లైవ్‌స్టాక్ సిబ్బంది ద్వారా కావాల్సిన సహాయసహకారాలు పొంది ప్రయోజనం పొందేవిధంగా సభ్యులను ఫెసిలిటేట్ చేయాలి.

**ప్రణాళికః ప్రతి గ్రామంలో కూలీ గ్రూపు సభ్యులకు 5 మందికి ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కలిపించాలి. దీనికి GSMS & STO బాధ్యత వహిస్తారుః**

**ఈ కార్యక్రమం ద్వారా ఎంత మంది ఏ రకమైన ప్రయోజనం పొందినారో వివరమైన రిపోర్టును STO ఇవ్వాలి. MTL రిపోర్టును పరిశీలించి పంపవలెను.**

**ఇతర సేవలుః**

- వ్యవసాయశాఖ
- హార్టికల్చర్
- సెరికల్చర్
- KVK
- ఆత్మ **(వ్యవసాయ టెక్నికల్ యాజమాన్య సలహాలు)**
- CRZBNF (DPMU)
- APDMP (AF- FA1,FA2 ) (SJT FA1,FA2)
- ICRISAT
- RDT
- పశు సంవర్ధక శాఖ
- ఉపాధి హామీ పథకం (MGNREGS), డ్వామా
- డి.ఆర్.డి.ఏ

# మా ఆశయం - లక్ష్యం - విలువలు

## 1. మా స్వప్నం :

1. ప్రజలందరూ ఆర్థిక, ఆరోగ్య జీవనోపాధుల భద్రత కలిగి సాంఘిక సమన్యాయం, స్త్రీ పురుష సమన్యాయం,పరస్పర గౌరవ మర్యాదలతో, సమాజంలో శాంతి ప్రజాస్వామిక వాతావరణంలో పరస్పర సహకారముతో నిర్భయంగా జీవించగలగాలి.
2. " ప్రజల కోసం ప్రకృతి, ప్రకృతి కోసం ప్రజలు" అనే అవగాహనతో, జీవ వైవిధ్య పరిరక్షణ, సుస్థిరమైన పర్యావరణం, జీవావరణం కాపాడబడుతూ ప్రకృతి ఒడిలో ప్రజలందరూ ఆరోగ్యకరంగా జీవించాలి.

## 2. మా లక్ష్యం :

1. నిస్సహాయులు, నిరుపేద రైతులు, వ్యవసాయ కూలీలను సంఘటితపర్చి, వారితో సంఘాలను, సహకార సంస్థలను స్థాపించి, వాటిని బలోపేతం చేసి, వాటి ద్వారా ఆదాయ భద్రత, పౌష్టికాహార, ఆహార భద్రత, సాధికారత, స్వయం సమృద్ధి సాధించడం ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు యొక్క ముఖ్య లక్ష్యం.
2. కరువు కాటకాలతో సతమతమవుతున్న రైతాంగంతో ముఖ్యంగా సన్న, చిన్నకారు, వర్షాధార రైతులతో కలిసి పనిచేసి, కనీస పెట్టుబడులతో కరువుకు తట్టుకొనే విధంగా పర్యావరణహిత, వాతావరణ హిత, సమగ్ర సుస్థిర వ్యవసాయ పద్ధతులను రైతుల భాగస్వామ్యముతో అభివృద్ధి చేసి, వాటిని వ్యాప్తి చేయుటకు ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు అంకితమైనది.
3. సుస్థిర పర్యావరణం, సమతుల్య జీవావరణం, స్థిరవాతావరణం, జీవవైవిధ్యాల్ని పెంపొందిస్తూ, ఎడారీకరణను నివారిస్తూ, ప్రజలు మరియు ప్రకృతి ఒకరినొకరు గౌరవించి పోషించుకొనే విధంగా సహజీవనం చేయునట్లు ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు కృషి చేస్తుంది.
4. నిరుపేదలు, జీవనావకాశాలు లేని మహిళలు, యువత అభివృద్ధి లక్ష్యంగా వారితో కలిపి పనిచేస్తూ, విభిన్న జీవనోపాధుల పెంపుదలలో భాగంగా సహకార సంస్థలను ప్రోత్సహించడం, వ్యవసాయ ఉత్పత్తుల ప్రొసెసింగ్, వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువలను జోడించడం, మార్కెటింగ్, వ్యవసాయ రంగాలలో ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు పనిచేస్తుంది.

5. గ్రామాలలో స్త్రీ-పురుష వివక్షతలు లేని సాంఘిక సమానత్వం, గౌరవప్రదమైన జీవనం పెంపొందించడంతో పాటు, శాంతి ప్రజాస్వామ్యం, పరస్పర సహకారం, సామాజిక అండదండల ఆధారంగా, బాధ్యతాయుత సామాజిక వాతావరణం పెంపొందించేందుకు ఎ.ఎఫ్ ఎకాలజీ సెంటరు కృషి చేస్తుంది.

6. ప్రభుత్వ సంస్థలతోనూ, భావసారూప్యత కలిగిన ప్రజా సంస్థలతోనూ, స్వచ్ఛంద సంస్థలతోనూ, వ్యక్తులతోనూ, మా సంస్థ కలిసి పని చేస్తుంది. ఇందులో భాగంగా సామాజిక ప్రయోజనం కోసం వివిధ సంస్థలు, మేధావులు, నిపుణులు, వ్యక్తులు చేస్తున్న కృషితో ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు చేయి కలిపి పని చేస్తుంది.

7. ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు ఒక సమర్థవంతమైన, చలనశీల, శాశ్విత సంస్థగా పనిచేసే లక్ష్యం కలిగి ఉంది. నిత్యం అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూ, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఉంటుంది. మారుతున్న పరిస్థితులకు, మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా తాను కూడా మారుతూ, సమాజాన్ని ప్రభావితం చేస్తుంది.

మా సంస్థ అనంతపురము జిల్లాలో ఒక అంతర్భాగం. ఈ బృహత్ ప్రయత్నంలో మేము ఏకాకులం కాదు. పై ఆశయాలు, లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వము, ప్రభుత్వేతర సంస్థలు, పౌర సంస్థలు, మీడియా, న్యాయ వ్యవస్థ, మేధావులు, శాస్త్రజ్ఞులు, సామాజిక కార్యకర్తలు మొదలగు వ్యవస్థలు ఎన్నో కృషి చేస్తున్నాయి. ఎవరిమటుకు వారు విడివిడిగానూ, సమన్వయంతోనూ ఈ దిశగా కృషి చేస్తున్నారు. ఈ మహత్తర కృషిలో ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు జిల్లాలో అంతర్భాగమై తన వంతు పాత్ర చురుకుగా నిర్వహిస్తున్నది.

### 3. మా ధర్మాలు :

ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు ఫాదర్ ఫెర్రర్ నిర్దేశించిన క్రింది ధర్మాలను సంస్థకు సిబ్బందికి ప్రవర్తనా నియమావళిగా భావించుకున్నది.

- **పరచింతన**
- **విధికి మించి కృషి చేయడం**
- **చేసే పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించడం**
- **సాధ్యమయినంత ఎక్కువ మంది అవసరంలో ఉన్న వారితో కలిసి పనిచేయడం.**

## 4. మా ప్రధాన విలువలు :

1. **పరచింతన, దయ, నిజాయితీ, కష్టపడి పని చేయడం, విశ్వసనీయత నిజం మాట్లాడుట లాంటి ప్రధాన మానవీయ విలువలు పాటించడం.**

   ఇతరుల పట్ల ప్రేమ, దయ, ఇతరుల శ్రేయస్సు గురించి ఆలోచన, నిజాయితీ, కష్టపడి పనిచేసే తత్వం, నిజం మాట్లాడడం, విశ్వసనీయత లాంటి ప్రధాన మానవీయ విలువలను మేము స్వతహాగా పాటిస్తూ, సమాజంలో ఆ విలువల పెంపుదల కోసం కృషి చేస్తాము.

2. **సాంఘిక సమానత్వం, స్త్రీ-పురుష సమానత్వం**

   సాంఘికంగా మనుషులందరూ సమానమని మేము విశ్వసిస్తాము. ముఖ్యంగా మహిళలు, అవకాశాల్ని అందుకోలేని వారికి, నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించి, సమానత్వం, పరస్పర సహకారం, సహజీవనం, ఆత్మ గౌరవంతో బతికే విధంగా కృషి చేస్తాము.

   సంస్థాగతంగానూ, మా ఎ.ఎఫ్ సంస్థ కార్యకలాపాల అమలులోను, ప్రజలతో మేము కలిసి పనిచేసేసందర్భాలన్నింటిలోనూ, జండర్ సున్నితత్వం, సామాజిక న్యాయం పాటిస్తూ, కుల, స్త్రీ పురుష వివక్షతలకు అవకాశం లేని విధంగా కృషి చేస్తాము.

3. **సుస్థిర పర్యావరణం**

   మా విధానాలు, పథకాలు అన్నీ సుస్థిర పర్యావరణాన్ని, జీవావరణ సమతుల్య అవగాహనను, సుస్థిర వాతావరణం ప్రకృతి సమతుల్యతలను గౌరవిస్తాము.

4. **ప్రభుత్వ సంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు, సామాజిక వ్యవస్థలు, పౌర సంస్థలతో కలిసి పని చేయడం.**

   మేము ప్రభుత్వ సంస్థలతోనూ, భావసారూప్యం కలిగిన ప్రజా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, పౌర సంస్థలతో కలిసి సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలమనే విశ్వాసంతో పనిచేస్తాము.

5. **ప్రభుత్వ విధానాలను, పథకాలను ప్రభావితపర్చడం.**

   నిరుపేదలకు, నిస్సహాయులకు, సుస్థిర పర్యావరణానికి అత్యధికంగా ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వ పథకాలు, విధానాల రూపకల్పనను ప్రభావితం చేయడానికి మేము కృషి చేస్తాము.

ACCION FRATERNA
ecology
centre
sustainable . human . nature


## యాక్షన్ ఫ్రెటర్నా ఎకాలజీ సెంటరు

ఉప్పరపల్లి రోడ్డు, బెంగళూరు హైవే

అనంతపురము – 515 002, ఆంధ్రప్రదేశ్

Tel:+91 (O) 8554 - 244 222, 246 884 Fax : +91 (O) 8554 - 244990

Email : mallareddy@accionfraterna.org ;  yvmallareddy@yahoo.co.in

www.af-ecologycentre.org